

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 9 | ఆగస్టు | 2025 | పేజీలు : 18


పేదవారి కలను సాకారం చేస్తున్న

# ప్రజా ప్రభుత్వం

రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నాం

పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ మిగతా 2లో..








3 లో

# రాఖీ...

## అనుబంధాల ప్రతీక

ప్రేమానుబంధాలను చాటుతున్న పండుగ


ఆధునిక కాలంలో తగ్గని ఆదరణ

కొరియర్ల ద్వారా తమ వారికి రాఖీలు పంపుతున్న వైనం

సోషల్ మీడియాలోనూ శుభాకాంక్షల వెల్లువ

నేడు రక్షాబంధన్ వేడుకలు

# వరలక్ష్మీ నమోస్తుతే



2 లో










# పేదవారి కలను సాకారం చేస్తున్న ప్రజా ప్రభుత్వం



మొదటి పేజీ తరువాయి..

నిర్మాణ, సమాచార పౌర సం బంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. కొబ్బరికాయ కొట్టి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి మొదటి బ్లాకును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను పరిశీలించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలువురు లబ్ధిదారులకు నూతన వస్త్రాలను బహూకరించారు. నిరుపేదలమైన తమకు రెండు పడక గదుల ఇండ్లను కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళ్లు, 2బిహెచ్ కె ఇండ్ల పంపిణీ కార్యక్రమం హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలోని ఆడిటోరియంలో నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేయగా, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కంప్యూటర్ బటన్ ఆన్ చేసి ర్యాండమైజ్ లో లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు, తన వద్దకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు. పేదవారి కలను ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందన్నారు. కట్టిన ఆరు సంవత్సరాలైన గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదన్నారు. ప్రైమ్ ల్యాండ్ అని, జీవనోపాదికి అన్ని ఆ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఇంకా అర్హులైన పేదవారికి స్లం ఏరియాలో ఉంటున్న వారికి కూడా కేటాయిస్తామని, అలాంటి వారి జాబితాను కలెక్టర్ రూపొందిస్తే అదనంగా ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నాలుగు విడతల్లో అర్హులందరికీ ఇళ్లు అందజేస్తామని పునరుద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా రానున్న మూడేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం

**కట్టి ఆరు సంవత్సరాలైనా గత పాలకులు ఇండ్లు ఇవ్వలేదు**

**పట్టణాల్లోని స్లమ్స్ లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించే యోచనలో ప్రభుత్వం**

**రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదే**

**రైతు ఖాతాల్లో రైతు భరోసా నిధులు తొమ్మిది రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమ చేశాం**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



ముందుకు సాగుతోందని తెలిపారు. హన్మకొండ లో ప్రారంభించిన డబుల్ బెడ్రూం ఇళ్లు ఈ పథకంలో భాగమేనని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళ లాంటివని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు. పేదల సంక్షేమం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తోందన్నారు. పదేళ్లలో గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, పాత రేషన్ కార్డులలో బిడ్డల పేర్లు, కోడళ్ళ పేర్లు నమోదు చేయలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. కానీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది పాత కార్డులలో కొత్తగా రేషన్ కార్డులలో చేర్చామని,రాష్ట్రవ్యాప్తంగా ఆరు లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదని అన్నారు. ప్రభుత్వం వరి పంట వేసిన ప్రతి రైతుకు మద్దతుగా నిలుస్తూ సన్న ధాన్యానికి రూ. 500 రూపాయల బోనస్ ను అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలను జమ చేసిందని తెలిపారు.పదేళ్ల వరకూ రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తరువాత రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, ఇతర జిల్లాల్లోని స్లమ్ ఏరియాలలో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పండగ వాతావరణంలో ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేసుకోవడం ఎమ్మెల్యే గా తనకెంతో సంతృప్తిగా ఉందన్నారు. దాదాపుగా అరవై లక్షల వ్యయమైన ఇండ్లను నిరుపేదలకు కేటాయించడం జరిగిందన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. గుడిసెలు వేసుకున్న అందరికి ఇండ్లను కేటాయించామని, ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే వారికి తప్పనిసరిగా



న్యూశాయంపేటలో కేటాయిస్తామన్నారు. ఇంకా చాలామంది నిరుపేదలున్నారని, శాయంపేట, తదితర ప్రాంతంలో ప్రభుత్వ భూములు గుర్తించి అక్కడ కూడా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే విధంగా కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. ఇండ్లలో తాగునీరు, విద్యుత్, తదితర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ నగరాభివృద్ధికి ఇది ఒక మైలురాయని అన్నారు. నిరుపేదల కు సొంతిల్లు ఒక కల, ఆ కలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో జరగని అభివృద్ధి ని 18 నెలల్లో చేసి చూపించారని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని అభివృద్ధి కి ఎమ్మెల్యేలు గా కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ అభివృద్ధి కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో వివిధ అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీ కి వెళ్ళినప్పుడు కూడా వరంగల్ ఎయిర్పోర్ట్, తదితర అభివృద్ధి కి కావాల్సిన నిధులకు కేంద్ర మంత్రులను కలిసినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తో ఇండ్ల పంపిణీ కార్యక్రమం పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. పేదలు ఎన్నో ఏండ్లుగా ఆశతో ఎదురు చూస్తున్న కల నెరవేరిందన్నారు.ఇండ్లు పొందిన లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా కేటాయింపు జరిగిందన్నారు. గుడిసెలు వేసుకున్న వారందరికీ ఇండ్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. 592 చదరపు అడుగుల విస్తీర్ణంలో 592 ఇండ్లను నిర్మించినట్లు తెలిపారు. అత్యంత విలువైన స్థలంలో ఇండ్లను నిర్మించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





## వరలక్ష్మీ నమోస్తుతే

హనుమకొండ సూర్య ప్రతినిధి , ఆగస్టు 08, మేజర్ న్యూస్: ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, వ్రతాలు , వాయినాలతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శ్రావణ శుక్ర వారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వరల క్ష్మీ వ్రతాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆల యాలు భక్తులతో కిటకిటలాడగా, వరలక్ష్మీ వ్రత్రాలు , కుంకుమార్చనలు, అమ్మ వారి నామస్మరణ, దీపకాం తులతో వెలుగొందాయి. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అమ్మ వార్ల కు ఒడి బియ్యం సమర్పించారు.



# తల్లీ కూతుళ్ళ దారుణ హత్య





**ఇనుప రాడుతో కొట్టి చంపిన దుండగులు**

**ఆస్తి తగాదాలే కారణమని అనుమానాలు**

**ఉలిక్కిపడ్డ తమ్మడపల్లి ఐ గ్రామం**







జఫర్ గడ్, ఆగస్టు 8 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి ఐ గ్రామంలో గురువారం రాత్రి తల్లి కూతుర్ల చెందిన గాలి రాణిమ్మ (58) ఆమె తల్లి తుమ్మ అన్నమ్మ (90) హత్యకు గురైన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం ప్రకారం శుక్రవారం ఉదయం పనిమనిషి ఇంటికి చేరుకొని యజమాని పిలుస్తూ ఇంట్లో వెళ్ళగా ఆమె తల్లి అన్నమ్మ మరణించి ఉండడంతో రాణిమ్మ కోసం ఊరు వాళ్లతో కలిసి వెతకగా ఇంటి ముందు గల వేప చెట్టు కింద హత్య చేసి పై నుండి కవర్ కప్పి ఉంచడంతో గమనించి వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన చేరుకుని పోలీస్ జాలిగంతో సంఘటన పరిశీలించి క్లూస్ టీం తో ఆధారాలు సేకరించారు. జాజిరెడ్డి కి ఇద్దరు భార్య పెద్ద భార్య ఒక కూతురు కొడుకు పుట్టినానంతరం మరణిస్తే పెద్ద భార్య సొంత చెల్లెలు అయిన గాలి రాణిమ్మను జాజిరెడ్డి రెండో వివాహం చేసుకున్నాడు. రాణి కి ఒక కూతురు అనంతరం భర్త జాజిరెడ్డి 35 సంవత్సరాల క్రితం మరణించడంతో ముగ్గురు పిల్లలను పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసింది. తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన గాలి రాణమ్మ 58 వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఈమె భర్త రాణమ్మ తల్లి అయిన అన్నమ్మ 93 దేవరుప్పుల మండలం నిరుమల గ్రామానికి చెందిన తల్లి అయినా వృద్ధురాలు అన్నమ్మ, పది సంవత్సరాల నుండి కూతురు దగ్గరనే ఉంటుంది. అన్నమ్మకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నప్పటికీ ఆయన. కూతురైన రాణమ్మ దగ్గరనే అన్నమ్మ ఉంటుంది. తల్లి పోషణ నిమిత్తం రెండు ఎకరాల భూమి కూతురు రాణమ్మకు ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ఏమైనా భూమి తగాదాలు కుటుంబ సభ్యుల మధ్య భూ తగాదాలు ఏమైనా చోటు చేసుకోవచ్చని అనుమానం వ్యక్తం అవుతుంది. కాక గురువారం రాత్రి రాణమ్మ తన ఇంట్లో పూరి చేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి మంచంలో పడుకోని ఉన్న తల్లి అయిన అన్నమ్మను ఇనుప రాడ్లతో కొట్టి చంపేశారు. ఇది గమనించిన కూతురు రాణమ్మ అడ్డుకునే ప్రయత్నం చేయగా అదే ఇనుప రాడ్లతో ఆమె తలపై కొట్టి చంపారు. పైగా రాణమ్మ మృతదేహం కనిపించకుండా ఆరుబయట పరదా కప్పినారు మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిపి నరసయ్య తెలిపారు.





## కాళేశ్వరంలో క్షుద్ర పూజల కలకలం

కాళేశ్వరం ఆగస్టు 8 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం కాళేశ్వరంలో క్షుద్ర పూజల కలకలం రేపాయి. గురువారం అర్ధరాత్రి ఆలయం వెనుక ఆర్చి గేటు వద్ద నడిరోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తులు పసుపు ,కుంకుమ, నిమ్మకాయలు, నల్ల క్లాత్, నల్లకోడి, గుమ్మడికాయలతో క్షుద్ర పూజలు నిర్వహించారు. తెల్లవారేసరికి నడిరోడ్డుపై కనబడడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇలాంటివి చర్యలు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



గీసుగొండ ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య): ఎలుకుర్తి హావేలిలో నిమ్స్ లైజ నింగ్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ తండ్రి ఇటీవల మృతి చెందారు.విషయం తెలిసిన పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పోలీస్ ధర్మారావు, విశ్వనాదాపురం, మచ్చాపూర్ ,ఎలుకుర్తి హవేలీ మాజీ సర్పంచ్ లు నాగేశ్వరరావు, ప్రకాష్,జయపాల్ రెడ్డి,గ్రామ నాయకులు రఘుపతి రెడ్డి,విజయ్,కైలాష్,మంద భాస్కర్,మంద రమేష్,దుకేరే రమేష్, ఏకాంబ సురేష్,అభిరెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలోని ఆశ్రమ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు

**ఆడపిల్లని పుట్టనిద్దాం పెరగనిద్దాం చదవనిద్దాం**

**మహిళల పైన జరుగుతున్న దాడులను అరికట్టాలి**

**మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ**



కాళేశ్వరం ఆగస్టు 8 మేజర్ న్యూస్ సూర్య:మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరంలోని ఆశ్రమ గరల్స్ హాస్టల్లో ముందస్తుగా రాఖీ వేడుకలు నిర్వహించడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ మాట్లాడుతూ దేశంలో గాని రాష్ట్రంలో గాని మహిళల పైన జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని వారు అన్నారు అదేవిధంగా మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని వారు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు కాలేశ్వరంలోని ఆశ్రమ గరల్స్ హాస్టల్ పాఠశాలలోనే ఘనంగా నిర్వహించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు మహిళలను అన్ని రంగాల్లో రాణించాలని వారు ఈ సందర్భంగా అన్నారు. ఇప్పుడున్నటువంటి సమాజంలో మహిళలు చదువుకునే క్రమంలో కావచ్చు కాలేజీలో కావచ్చు ఉద్యోగాలు చేసే ఆఫీసులలో కావచ్చు మహిళలు లైంగికంగా వేదించబడుతున్నారని అని అన్నారు.భారత రాజ్యాంగంలో మహిళలకు ఉన్నటువంటి హక్కుల్ని వారికి పగడ్బందీగా అమలు చేయాలని వారు ఈ సందర్భంగా అన్నారు ఎస్ఎఫ్ఐ గా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అనేకమైనటువంటి కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతుందని వారు ఈ సందర్భంగా తెలియజేశారు అదేవిధంగా .ఆడపిల్లని పుట్టనిద్దాం పెరగనిద్దాం అనే నినాదంతో ఎస్ఎఫ్ఐ ముందుకు వెళుతుంది అని తెలియ జేశారు దీనిని విద్యార్థులు అందరూ కూడా తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా మహిళలపై జరుగుతున్నటువంటి దాడులను అరికట్టాలని దాంతోపాటు మహిళలకు రక్షణ చట్టాలు పగడ్బందీగా అమలు చేయాలని అన్నారు.

## రాఖీ... అనుబంధాల ప్రతీక



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , ఆగస్టు 08, మేజర్ న్యూస్, అక్కా తమ్ముళ్లు... అన్నా చెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకొనే పండుగే రాఖీ. సోదరి తన సోదరుడు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటే... సోదరి కట్టిన రక్షా బంధాన్ని స్వీకరించిన సోదరుడు తానెప్పుడూ సోదరికి రక్షగా ఉంటానని ఈ పండుగ ద్వారా తెలియచేస్తారు. సమాజంలో నానాటికి బంధాలు, అనుబంధాలు దూరమవుతున్న తరుణంలో రక్షాబంధన్ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు అనుబంధాలను బలోపేతం చేస్తుంది. సోదర , సోదరీమణుల మధ్య ఉండే అనుబంధాలు, ప్రేమానురాగాలకు అద్దం పట్టే పండుగ కావడం తో మానవ సంబంధాల మెరుగుదలకు , విచక్షణకు ఇది ఎంతో దోహదం చేస్తుంది. ఆత్మీయల మధ్య అనుబంధానికి, ఐకమత్యానికి , పరస్పర సహకారానికి చిహ్నంగా నిలుస్తుంది రాఖీ పండుగ. ఆధునిక కాలంలోనూ ఎక్కడ ఉన్నా తమ అన్నా తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు ....అక్కా చెల్లెళ్లు తరలి వస్తుంటారు. అలాగే వివిధ ప్రాంతాలలో ఉన్న వారు సైతం కొరియర్ లోనూ తమ వారికి రాఖీలు పంపిస్తూ అనుబంధాలను చాటి చెబుతున్నారు ఫేస్ బుక్ , వాట్సప్ లోనూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## మంత్రి పొంగులేటికి పూల మొక్కను అందజేసి స్వాగతం పలికిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ (పశ్చిమ) నియోజకవర్గం పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల ప్రారంభోత్స వానికి శుక్రవారం ఉదయం హనుమకొండ కు చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: మాసవారి తనిఖీ ల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ముందుగా భద్రతను పరిశీలిస్తూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. రిజిస్టర్లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపి రామ్, తాసిల్దార్ హుస్సేన్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి శ్రీకాంత్, ఎలక్షన్ సిబ్బంది, భద్రత సిబ్బంది ఉన్నారు.

# ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

### వర్షాల నేపథ్యంలో జాగ్రత్త లు పాటించండి

### ఇబ్బందులు ఎదురైతే ఫోన్ చేయండి

### జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 08, మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం తెలిపారు .భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు ₹9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.



# సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి



### నగర మేయర్ గుండు సుధారాణి

### సాస్కి పథకం విధి విధానాలను మేయర్ కు

### వివరించిన కమిషనర్, అధికారులు

వరంగల్ టౌన్, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారు లను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (సాస్కి) పథకం ప్రతిపాదనల రూపకల్పన పై కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ స్కీమ్ యొక్క విధి విధానాలను మేయర్ కు వివరిస్తూ 10 లక్షల జనాభా కేటగిరి విభాగం లోకి నగరం వస్తుందని ఇందులో భాగం గా స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు, గ్రౌండ్ వాటర్ రీచార్జ్ యూనిక్ ఐ డి హౌస్ నెంబర్ లు బావుల రీచార్జింగ్ నీటి వనరుల పునరుద్ధరణ ప్రభుత్వ ప్రైవేటు అసెస్మెంట్ ల మ్యాపింగ్ నైబర్ హుడ్ పార్క్ ల ఏర్పాటు, వాటర్ సప్లై స్ట్రాం, వాటర్ డ్రైన్స్ జీ ఐ ఎస్ మ్యాపింగ్ వంటి అంశాలను వివిధ దశలలో చేయడం వల్ల నగరాభివృద్ధికి దశల వారీగా నిధులు లభిస్తాయని తెలిపారు. ఇందులో కొన్ని అంశాలకు డి పి ఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుందని, మరోకొన్నిటికి నేరుగా ప్రతిపాదనలు పంపించాలని పేర్కొన్నారు.

అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యక్రమ అమలుకు సంబం ధించి సమగ్ర వివరాలను సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేసి డి పి ఆర్ సంబంధిత అంశాలకు రూపకల్పన చేయాలని, మిగతా వాటికి నేరుగా ప్రతిపా దనలు తయారు చేసి పంపించాలని తెలిపారు. కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, డి ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ తో కలిసి ఆర్ పి లకు

### మొక్కలు అందజేసిన చేసిన మేయర్

వరంగల్ టౌన్, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మెప్మా కు చెందిన ఆర్ పి లకు మొక్కల అందజేత కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మైదాన ప్రాంతాలలో, ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటడమే కాకుండా ఇండ్లలో కూడా మొక్కలు నాటాలని కోరుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ తరపున నర్సరీలలో మొక్కలు పెంచి అందజేయడం జరుగుతుందని, మొక్కలను నాటకుండా వృధాగా వదిలేస్తే కమిషనర్ చర్యలు తీసుకుంటారని తెలిపారు. రిసోర్స్ పర్సన్ లు స్వయం సహాయక బృంద సభ్యురాలు మొక్కలను వృధాగా పడవేయకుండా కచ్చితంగా నాటేలా చూడాలని పేర్కొన్నారు. నగరాలలో కుండీలలో మొక్కలు పెంచే సాంప్రదాయం మొదలైందని, కుండీలలో కూడా మొక్కలను పెంచవచ్చునని, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజలు కోరిన మేరకు ఔషధ పండ్ల మొక్కలను అందజేయాలని నగర పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. పార్కులను, బండ్ లను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇక డోర్ టు డోర్ (హోమ్ సైడ్) మొక్కల పంపిణీ కార్యక్రమం మిగిలిందని ఇట్టి కార్యక్రమాన్ని ఆర్పీలు విజయవం తంగా పూర్తి చేసినట్లయితే వన మహోత్సవ కార్య క్రమం నగరంలో విజయవంతం అవుతుందని మే యర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేలా ప్రతి గృహానికి బల్దియా నుండి మొక్కలను అందజేయడం జరుగుతుందని, సోమవారం నుండి ప్రతి వార్డులో కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలను అందజే యాలని తెలిపారు. ప్రతి ఇంటికి మొక్కలను అంద జేసే కార్యక్రమంలో ఆర్పీలది ప్రత్యేక బాధ్యత అని, సానిటేషన్ హార్టికల్చర్ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్థానిక కార్పొరేటర్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన ,సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,హెచ్ ఓ లక్ష్మారెడ్డి, టి ఎం సి రమేష్, సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



# జల సంరక్షణకు విస్తృత చర్యలు తీసుకోవాలి

**చుక్క నీరు కూడా వృధా కాకూడదు**

**ప్రతి వర్షపు చుక్కను భూమిలో ఇంకింప చేయాలి**

**ఇందిరమ్మ ఇండ్ల పూర్తికి లబ్ధిదారులకు**

**పూర్తిస్థాయిలో సహకారం అందించాలి**

**మొక్కలను విస్తృతంగా నాటి వన మహోత్సవం**

**లక్ష్యాలను అధిగమించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: జల సంరక్షణకు విస్తృత చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని వసంత ఆధ్వర్యంలో స్టేషన్గన్పూర్ డివిజన్ లోని గ్రామాలలో జల సంరక్షణ, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం



కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా జల సంరక్షణ కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్గన్పూర్ డివిజన్లోని విశ్వనాథపురం, రాఘవాపూర్ తానేదారిపల్లి కొత్తపల్లి, తాటికొండ, ఇప్పగూడెం, మీదికొండ, రంగరాయ గూడెం తదితర గ్రామాలలో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాలలో జల సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు సమృద్ధిగా ఉన్నాయని, అందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అందుకొరకు పట్టిష్టమైన ప్రణాళిక రూపొందించాలని , అటవీ శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని, ఫాం పాండ్స్, చెక్ డ్యామ్స్, వాటర్ షెడ్స్, రీఛార్జ్ బోర్స్ వంటివి ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేటు భూములలో కూడా చేపట్ట వచ్చునన్నారు. ముందుగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ సాగుకు కావలసిన పరికరాలను అందించాలన్నారు. వ్యవసాయం సేద్యంచేస్తూ, ఉత్పత్తులతో ప్రగతి సాధిస్తున్న రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సంబంధిత పరికరాలను సబ్సిడీపై మంజూరు చేయాలన్నారు కట్టర్స్ , స్ప్రేయర్స్ వంటి యంత్ర పరికరాలు అందించి మరింత ప్రోత్సహిం చాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలియజేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగేందుకు సమస్యలు తలెత్తకుండా ఇసుక, ఇటుక, కంకర, మొరం, ఐరన్ వంటి సామాగ్రి ధరలను నియంత్రించడమే కాక లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని, దానితో పాటు మేస్త్రి ల చార్జీలను నియంత్రింప చేస్తూ లబ్ధిదారుల ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు.వన మహోత్సవ కార్యక్రమం పై మాట్లాడుతూ 100 శాతం మొక్కలు నాటి ప్రగతి సాధించాలని తెలిపారు. ప్రతి మొక్క జియో ట్యాగ్ చేయాలన్నారు.జాతీయ కుటుంబ లబ్ధి పథకం కింద అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి ఆర్థికంగా చేయూత అందించాలన్నారు. సమీక్ష సమావేశంలో స్టేషన్గన్పూర్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయ శ్రీ, ఏపీవో ప్రేమయ్య ,పంచాయతీ సెక్రటరీలు, ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ప్రయాణికులకు ప్రమాదకారి

**ఖమ్మం వరంగల్ జాతీయ రహదారికి రక్షణ కరువు**

**ఆర్ అండ్ బి అధికారుల జాడ ఎక్కడ?**

**జీతాలు వస్తే చాలు ఎవరి జీవితాలు ఏమైపోతే ఏమి అన్న తీరు**

**రోడ్డుపై అణువణున గుంటలే ప్రయాణికులకు యమపాశాలె**

తొర్రూర్ ఆగస్టు 8 మేజర్ న్యూస్ (సూర్య) : పేరుకే ఎన్ హెచ్ 563 వరంగల్ టూ ఖమ్మం జాతీయ రహదారి, కానీ ప్రయాణికులకు ప్రమాదకారిగా మారింది. తొర్రూర్ నుండి దంతాలపల్లి వెళ్లే వైపు అణువణున గుంతలు ఉండడం మూలంగా నిరంతరం ప్రయాణిస్తున్న ప్రయాణికులు మాత్రం ప్రాణాలు అరిచేతుల పెట్టుకొని ప్రయాణించడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వాలు మారిన పరిపాలన తీరులో మార్పు లేకపోవడమే దీనికి కారణమా, పాలకుల నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా తెలియదు కానీ మెయిన్ రహదారిపై ఉన్న గుంతలను పూడ్చే నాధుడే లేకపోవడం విశేషం. రహదారుల భద్రత కోసం ప్రభుత్వాలు ఆర్ అండ్ బి అధికారులను ఏర్పాటు





చేసినప్పటికీ రోడ్లపై ఎలాంటి పర్యవేక్షణలు చేయకుండా 'కంచ చేను మేస్తే కాపు ఎవరన్నా చందంగా'వ్యవహరించడం మూలంగా రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు గమ్యం చేరే అవకాశం కనిపించడం లేదు. ప్రయాణించే రహదారిపై ప్రయాణికుల ప్రాణాలు ఏ క్షణంలో గాలిలో కలుస్తాయో తెలియకుండా పోయింది.లక్షల్లో జీతాలు తీసుకుంటున్న అధికారులు లక్షణంగా గుంతలను పూడ్చకుండా వదిలేయడంతో ఎవరిని ఏ క్షణంలో యమపాశం వెంటాడుతుందో తెలియని తీరుగా రహదారులు మారడం శోచనీయం. నిరంతరం ఈ రహదారి పైన వందలాది వాహనాలు గుంతలను తప్పియవు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి, అనేకమంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. కానీ ఆరు ఇండియా అధికారులు మాత్రం మొద్దు నిద్ర విడకపోవడం ఏంటని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. కావున జిల్లా ఉన్నతాధికారులు దీనిపై స్పందించి రహదారుల పై ఉన్న గుంతలను పూడ్చి, ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.



# మ్యూటేషన్ పై అధికారుల అలసత్వం

**తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంట చేసి నిరసన**

**మండల రెవెన్యూ అధికారుల హామీతో సద్దుమనిగిన వివాదం**



వర్ధన్నపేట ఆగస్టు 08 (మేజర్ న్యూస్ సూర్య): తన తండ్రి మరణించడంతో తండ్రి పేరు మీద ఉన్న 3ఎకారాల వ్యవ సాయ భూమిని మ్యూటేషన్ చేయాలని కోరుతూ గత ఎనిమిది నెలల నుంచి తహశీల్దార్ కార్యాలయం చుట్టు చెప్పులు అరిగెల తిరిగిన పట్టించుకోకపోవడంతో ఏకంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాల యం ఎదుట బాధితులు వంట చేసి నిరసన తెలిపిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడి కథనం ప్రకా రం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నాంపెల్లి కుమారస్వామి తండ్రి యాకయ్య గత ఎడాది నవంబర్ మాసంలో మరణించాడు. తన తండ్రి యాకయ్య పేరుతో ఉన్న వ్యవసాయ భూమిని మ్యూటే షన్ చేయాలని కోరుతూ కార్యాలయం చూట్టు తిరుగుతున్న అదికారులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తు న్నారని ఏకంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట కుండలో బియ్యం పోసి వంట చేస్తుండగా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని త్వరితగతిన మ్యూటేషన్ చేస్తామని హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణింగింది. ఈ విషయంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ అసిఫ్ వివరణ కొరగా మ్యూటేషన్ సంబందించిన సరైన పత్రాలు అందజేయకపోవడం తో పాటు ఫ్యామిలీ సర్టిపికేట్ కోసం విచారణకు సహకారించకపోవడవంతో అలస్యం అయిందని తెలిపారు.

# మండల కేంద్రంలో లేస్తున్న దుమ్ము నివారణకు చర్యలు తీసుకోవాలి: సిపిఎం

వెంకటాపురంనూగూరు ఆగస్టు 8 సూర్యా మేజర్ న్యూస్ : వేలాది ఇసుక లారీల వల్ల లేస్తున్న దుమ్ము ధూళి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంకటాపురం తాసిల్దార్ కు సిపిఎం బృందం గురువారం నాడు మెమోరాండం అందజేసింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో ప్రస్తుతం నడుస్తున్న ఏడు ఇసుక ర్యాంపులతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇసుక ర్యాంపులకు సంబంధించిన లారీలు కూడా మండల కేంద్రం మీదుగా రవాణా జరుగుతుందని దీంతో వేలాది ఇసుక లారీలు లేపుతున్నా దుమ్ము ధూళితో ప్రధానంగా కూరగాయలు, తిను బండరాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు షాపుల్లోకి దుమ్ము వచ్చి చేరుతుందని దీంతో వస్తువులు ఖరాబ్ అవుతున్నాయని వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు నిత్యం మండల కేంద్రంలో వేలాది మంది ప్రజలు





తమ అవసరాల కోసం వ్యాపార నిమిత్తం వస్తుంటారని లారీలు లేపుతున్న దుమ్ము ధూళి పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, ఇతర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు, వ్యాపారస్తుల ఆరోగ్యాలను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించారు, మండల కేంద్రంలో దుమ్ము లేవకుండా దుమ్ము నియంత్రణ మిషన్ ద్వారా దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు మండలంలో ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక లారీలకు పార్కింగ్ స్థలాలను కేటాయించుకోవాలని తద్వారా ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని సూచించారు ప్రతిరోజు ఇసుక ర్యాంపుల లో 80 లారీలకు లోడింగ్ పరిమితి ఇచ్చేలా ఉన్నత అధికారులు కృషి చేయాలని మెమోరాండంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, గుండమల్ల ప్రసాద్, ఇరుప శీను, కోగిల మాణిక్యం, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# కాళేశ్వరాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



కాళేశ్వరం ఆగస్టు 8 మేజర్ న్యూస్ సూర్య: శ్రావణమాసం, వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా శుక్రవారం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు, కాళేశ్వరం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతమును ఆచరించినారు. సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళా భక్తులందరికీ దేవస్థానం నుండి పసుపు, కుంకుమ, గాజులు, బ్లౌజ్ పీసులు మరియు పూజా సామాగ్రి ఇవ్వడం జరిగినది. పూజ అనంతరం అర్చక స్వాములు, వేద పండితులు భక్తులందరికీ ప్రత్యేక తీర్థ ప్రసాదములు ఇచ్చి ఆశీర్వచనం చేసినారు.

# రోడ్డు పక్కన ఎండిపోయిన చెట్లతో ప్రయాణికులకు, పర్యాటకులకు ముప్పు

### తొలగించాలని వేడుకుంటున్న బుస్సాపూర్ గ్రామస్తులు



గోవిందరావుపేట, ఆగస్టు 8 (మేజర్ న్యూస్ సూర్య): నిత్యం పర్యటకులతో, గ్రామస్తుల రాకపోకలతో రద్దీగా ఉండే బుసాపురం, లక్నవరం రోడ్డు పై ప్రయాణించే పర్యాటకులకు, స్థానికులకు ఎండిపోయిన చెట్లతో పెద్ద ముప్పు పొంచి ఉంది. కల్వరి జాతీయత రామవరం ఐదు భారీ వృక్షాలు పూర్తిగా ఎండిపోయి శిధిలావస్థకు చేరుకున్నాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి తెలపండి. ఇప్పటికే చాలాసార్లు ఎండిపోయిన చెట్టుకొమ్మలు రోడ్డుపై పడుతున్నాయి. గాలుల తీవ్రతకు, ఎండిపోయిన చెట్లు కూలిపోయే ప్రమాదం ఉండడంతో ఇకనైనా అటవీశాఖ, ఈ రోడ్డును నిర్వహించే పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోని చెట్లను తొలగించి పర్యాటకులకు, గ్రామస్తులకు, స్థానికులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి మాత వ్రతాలు

### ప్రత్యేక పూజలు వాయినాలు సమర్పించుకున్న మహిళలు



గణపురం ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ దూడపాక శంకర్ శోభ దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో





వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. దక్షిణ ముఖ ఆంజనేయ స్వామి దేవాలయ అర్చకులు వేద పండితులు శ్రీమాన్ గోవర్ధన వేణుగోపాలాచార్యులు వరలక్ష్మి వ్రత పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు ఒకరికొకరి వాహనాలు సమర్పించుకున్నారు. వ్రతం సందర్భంగా అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం



### మైనారిటీ పాఠశాల విద్యార్థుల సమస్యలు పట్టించుకోరా

### అపరిశుభ్రంగా పాఠశాల ప్రాంగణం

### గాలి వెళుతురు లేక విద్యార్థుల ఇబ్బందులు

### కలెక్టర్ స్పందించి సమస్యలు పరిష్కరించాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 08 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలేదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రంలోని మైనార్టీ పాఠశాలను, కళాశాలను సందర్శించారు. అనంతరం పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులనూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనారిటీ స్కూల్ లో విద్యార్థులు వివిధ కారణాల వల్ల తరగతుల కు గైర్హాజరు అవుతున్నారని ప్రతి రోజు క్లాసులకు వెళ్ళే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులు ప్రోత్సహించాలని అన్నారు స్కూల్ ప్రాంగణాన్ని చూస్తేచాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉందని విద్యార్థులకు క్లాసులు పూర్తయిన తర్వాత వచ్చే రూములలో గాలి వెలుతురు లేదని సరైన ఎన్విరాన్మెంట్ లేదని పిల్లలు కూడా గతంలో బెడ్స్ అన్ని డిస్మెంటల్ చేసి ఒక్క రూమ్లో వేశారని ఆయన అన్నారు బెడ్స్ ఎందుకు ఉపయోగించడం లేదంటే గదుల్లో సీలింగ్ హైట్ తక్కువ గా ఉందని బెడ్స్ సీలింగ్ కి తగులున్నదని చెపుతున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.బెడ్స్ ఉండి కూడా విద్యార్థులు కింద పడుకోవడం దురదృష్టకరమని స్కూల్ ప్రాంగణం పిచ్చి చెట్ల తో నిండిపోయి ఉందని డ్రైన్ వాటర్ నిలిచిపోయి ,దోమలు పెరిగే అవకాశం ఉందని,విద్యార్థులు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని అన్నారు ఇంత పెద్ద రెసిడెన్షియల్ స్కూల్ ఉన్నప్పటికీ ఇక్కడ చదువుకునే విద్యార్థులకు విద్యతో పాటు పరిసర ప్రాంతాలు కూడా సరిగా ఉండాలని ఎడ్యుకేషన్ బాగుండాలి, ఫుడ్ బాగుండాలి.విద్యార్థులకు నమ్మకం కలిగించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ,జిల్లా యంత్రాంగం స్కూల్ ప్రాంగాణం వసతి గృహంలో వెలుతురు తక్కువగా ఉందని అన్నింటిని త్వరిత గతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు, సింగరేణి కార్మికులు,గండ్ర యువసేన నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## భూ నిర్వాసితులతో

# కలెక్టర్ సమావేశం

### ఆర్బిట్రేషన్ పై చర్చ

గీసుగొండ ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన శుక్రవారం163 గ్రీన్ ఫీల్ నేషనల్ హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన సంగెం మండలం తిమ్మాపూర్ గ్రామ భూనిర్వాసిత రైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఆర్బిట్రేషన్ నిర్వహించారు.ఈ ఆర్బిట్రేషన్లో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి,తహసిల్దార్లు రాజ్ కుమార్,నేషన్ హైవే సైట్ ఇంజినీర్ ఈశ్వర్ రైతులు పాల్గొన్నారు.



### ఉప్పలయ్య కుటుంబానికి

### మాజీ ఎంపీ కవిత పరామర్శ



నెల్లికుదురు: ఫిబ్రవరి ఆగస్టు,8 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుండెపాక ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా శుక్రవారం వారి కుటుంబాన్ని మాను కోట మాజీ ఎంపీ బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత పరామర్శించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉప్పలయ్యతో నాకు ఎమ్మెల్యేగా ఉన్నప్పటినుంచే పరిచయం ఉందని అన్నారు.జాతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని మండల కేంద్రానికి వచ్చిన ప్రతిసారి ఆప్యాయతగా పలకరించేవాడని,బ్రతికున్నంత కాలం నిస్వార్థంగా జాతి కోసం పనిచేశాడని రాష్ట్రస్థాయిలో ఆయనకంటూ ఒక గుర్తింపు ఉద్యమంలో సంపాదించుకున్నాడని అన్నారు.మండలంలోని ప్రజా సంఘాలకు పెద్దదిక్కుగా నిలవడమే కాకుండా ఏ ఒక్కరికి తలవంచకుండా అవసరం ఉన్నవారికి అందుబాటులో ఉండి పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఆయన మృతి ఎమ్మార్పీఎస్ కు ప్రజా సంఘాలకు తీరని లోటు అని కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని అన్ని విధాలుగా కుటుంబానికి అండగా ఉంటానని భరోసానిచ్చారు. అనంతరం ఇటీవల కరెంట్ షాక్కు గురై హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్దనే కోలు కుంటున్న బూరుగుల అంబేద్కర్ ను పరామర్శించారు ఈ సందర్భంగా వారి వెంట మాజీ సర్పంచ్ యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ ,గ్రామ పార్టీ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆది రెడ్డి, జాతీయ మాల మహానాడు కార్యదర్శి ఆశోద భాస్కర్ ,మాజీ కో ఆప్షన్ సభ్యులు రహమాన్, నాయకులు అశ్విన్, శ్రీనివాస్, బిక్షపతి తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా వారాహీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

### హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన

### టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు



మల్హర్, ఆగస్టు 08 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలంలోని పెద్దతూండ్ల పంచాయతీ పరిధిలోని గాదంపల్లిలో శుక్రవారం శ్రీ వారాహీదేవి, నవగ్రహ విగ్రహాల యంత్ర ప్రతిష్టాపన మహోత్సవం వేదమంత్రోచ్చరణల మద్య విగ్రహాలను తీసుకు వచ్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ప్రజల శ్రేయస్సు సుఖసంపదల కోసం ప్రార్ధనలు చేశారు. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో సానుకూల భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ



కార్యక్రమంలో వారి వెంట గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, తాడిచర్ల పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, ఎంజీ ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి, యూత్ డివిజన్ కార్యదర్శి మండల రాహుల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, అడువాల మహేష్, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి




**విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**విద్యార్థి దశ నుండే భవిష్యత్తులో సాధించే స్థాయిని ఎంచుకొని**

**దృఢమైన లక్ష్యంతో సాధించేందుకు కృషి చేయాలి**

**విద్యార్థులకు ఉద్బోధ చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 08, మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.గురువారం కలెక్టర్ జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను విద్యాశాఖ అధికారి భోజన్న, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామి సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ ఈ సందర్భంగా 9, 10 తరగతిలో విద్యార్థులతో ముచ్చటించారు. వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలని అనుకుంటున్నారని ప్రశ్నిస్తూ వారి నుండి సమాధానాలు రాబట్టారు.ఎంచుకున్న స్థాయిని బట్టి ప్రణాళిక బద్ధంగా కృషి చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ డిగ్రీ తప్పనిసరిగా పాస్ కావాలన్నారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా ఉంటున్నది, ఈరోజు ఏమేం పెట్టారు



అని అడిగి తెలుసు కున్నారు. అదే విధంగా విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాంల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవాలని క్రమశిక్షణతో ఎదగాలన్నారు. భవిష్యత్తులో ఏమి కాదలుచుకున్నారో ఇప్పటినుండి ప్రణాళికగా ఎంచుకొని లక్ష్యం సాధించేందుకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. కలెక్టర్ వెంట మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం.. ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

**శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని**

**మహిళలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకున్న మహిళలు**

**మహాలక్ష్మికి మహిళల నీరాజనాలు**



మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 08, మేజర్ న్యూస్(సూర్య):రావమ్మా.. మహాలక్ష్మీ రావమ్మా.. అంటూ మహిళలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం మారుతి హోమ్స్ అపార్ట్మెంట్ నందు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. సాయంత్రం లలితాదేవి పారాయణం , అమ్మవారి కి నామస్మరణలు, దీపకాంతులతో





మారుతి హోమ్స్ అపార్ట్మెంట్ నందు కళకళలాడింది. వ్రతానికి సమీప బంధువులను, మిత్రులను ఇంటికి ఆహ్వానించారు. పసుపు కుంకుమలు, పప్పు బెల్లాలు, వాయినాలుగా ఇచ్చుకొని ఆశీస్సులు పొందారు. అమ్మ వారి వ్రతం అనంతరం పెద్దవారి నుంచి ఆశీర్వాదాలు స్వీకరించారు. దీంతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.





**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు**

# అన్ని ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 08 మేజర్ న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కోర్చోడానికి వీలుగా షామియాన, కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేసేందుకు డిఆర్డీఓ కు ఈ నెల 11వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**

**-పట్టణంలో ఆకస్మిక పర్యటన చేసిన ఇన్చార్జి కలెక్టర్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు8,మేజర్ న్యూస్ (సూర్య): ప్లాస్టిక్ నియంత్ర ణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.శుక్రవారం ఉదయం ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ పట్టణంలోని వార్డులను, మార్కెట్, జక్షన్లు ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు,పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ వార్డులు మార్కెట్ జక్షన్లు ప్రాంతాలలో శానిటేషన్ చెయ్యాలని, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంట వెంటనే తరలించి, తడి చెత్త, పోడి చెత్త ను వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలన్నారు,ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని,ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారుపెండింగ్ లో ఉన్న జంక్షన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణం, కాలువలు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, శానిటరీ ఇన్స్ఫెక్టర్ సుధాకర్, తదితరులు ఉన్నారు.





## వైభవంగా వరలక్ష్మి పూజలు

గీసుగొండ ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని ఎలుకుర్తి హవేలీ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం,శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం పెద్ద ఎత్తున మహిళలు హాజరై భక్తిశ్రద్ధలతో గౌరమ్మను చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు తిరుమల పురుషోత్తమ చారి,భాగవతుల మోహన్ శర్మ,భాగవతుల ఉమామహేశ్వర శర్మ, భాస్కరాచారి, దేవాలయ చైర్మన్ బొమ్మినేని నారాయణరెడ్డి,కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కారోబార్ సంఘం రాష్ట్ర ఆర్గనై జర్ సెక్రెటరీణగా యుగేందర్



చిట్యాల, ఆగస్టు 8 మేజర్ న్యూస్: తెలంగాణ గ్రామ పంచాయతీ రాష్ట్ర ఎంప్లాయిస్ యునైటెడ్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పెండ్లి యుగేందర్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన నియమాక పత్రాన్ని అందజేశారు. మండలంలోని గుటూరు పల్లి గ్రామ కారోబార్ గా పెండ్లి యుగేందర్ పని చేస్తున్నాడు. యుగంధర్ కారోబార్ల సమస్యల సాధనలో ముందుండి సంఘ బలోపేతానికి కృషి చేసినందున ఆయన సేవలను గుర్తిం చి రాష్ట్ర కమిటీ లో నియమించినట్లు శ్రీకాంత్ తెలిపారు. తనను రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీగా నియమించినందుకు కారోబార్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ కు పెండ్లి యుగేందర్ ధన్యవాదాలు తెలిపారు.

## స్కూల్ బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలు పంపణి




తాడ్వాయి ఆగస్టు 08మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా ఏటూర్ నాగారం, తాడ్వాయి మండలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మంకు చెందిన వారు మండలలలోని కాటాపూర్, గంగారం ,కౌశెట్టివాయి,ఏటూర్ నాగారం మండలలో ఆకులవారి ఘనపూర్ గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 300 మంది నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,పెన్నులు,నోట్ పుస్తకాలు, పలకలు గ్రేస్ స్వచ్ఛంద సంస్థ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి కాటాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాయం మానేశ్వరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ,సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్.యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్,కంతి ముత్తయ్య, కె పుల్లారావు,ఉపాధ్యాయులు మల్లెల స్వప్న,వంశీ,వి రాంబాబు, జి రవీందర్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం



తాడ్వాయి ఆగస్టు 08మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో 64,65 వ బూతులలో ఇంటింటి ప్రచారంలో భాగంగా బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను వివరిస్తూ కరపత్రాలు డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది దానిలో భాగంగా ఉచిత రేషన్ బియ్యం , ఉజ్వల యోజనతో ఫ్రీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం , ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద అర్హత గలవారికి రుణాలు అందించారు.ప్రతి గ్రామ పంచాయతీకి స్మశాన వాటికలు,పల్లె ప్రకృతి వనాలు, ప్రతి గ్రామానికి గ్రామీణ ఉపాధి పథకం ద్వారా సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు,వీధిలైట్లు,ప్రతి గ్రామపంచాయతీకి పారిశుద్ధ ట్రాక్టర్లు,వాటర్ ట్యాంకర్లు,పీఎం కిసాన్ సమ్మాన్ పథకం కింద అర్హత గల గుంట భూమి ఉన్న ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 మూడు విడుతలుగా నేరుగా రైతు ఖాతాలోకి జమ చేయడం నిరుపేదలకు అంత్యోదయా పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం,ఎరువులపై సబ్సిడీ, వరి దాన్యాన్ని కొనడం,తెలంగాణ కు రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీ,కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, కాకతీయ టెక్స్టైల్ పార్క్,5 వందే భారత్ రైల్లు ఇలా ఎన్నో మన మోడీ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కాంగ్రెస్,బీ ఆర్ ఎస్ పార్టీలతో తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే కాంగ్రెస్,బీ ఆర్ ఎస్ పార్టీ లు దొందు దొందే అని అవినీతి కి కంచు కోట కాంగ్రెస్ అయితే అవినీతి పై కట్టిన కోట బీ ఆర్ ఎస్, కాంగ్రెస్ ది నేతల కుటుంబాల పాలన అయితే కల్వకుంట్ల ది కుటుంబ పాలన, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాంగ్రెస్ రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తుందని,కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు,కౌలు రైతు భరోసా,నిరుద్యోగ భృతి ఇవ్వక, జాబ్ నోటిఫికేషన్ లేక,అటు రైతులను ఇటు యువతకు మోసపూరిత హామిలిచ్చి మోసం చేస్తుంది అని 42% బీసీ రిజర్వేషన్ లో 10%ముస్లింలకు ఇచ్చేందుకు కుట్ర పన్ని బీసీ సమాజానికి మోసం చేస్తోందని ప్రజలు ఈ రెండు పార్టీల కు తగిన బుద్ధి చెప్పాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ డ్యాగల సలేందర్ మండల సీనియర్ నాయకులు కోర్నిబెల్లి సేనాపతి, పిన్నింటి. సంజీవ రెడ్డి,ఆలెం.రాకేష్,బూత్ అధ్యక్షుడు పెండ్యాల శ్రీకాంత్, వర్దెల్లి వెంకన్న,గునిశెట్టి.సందీప్తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల క్షేమం కోసం వాహనాల దారి మళ్లింపు

### రూట్ మ్యాప్ ను వివరించిన ములుగు డిఎస్పి రవీందర్

### ప్రయాణికులు సహకరించాలని సూచన

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 8 (మేజర్ న్యూస్): జాతీయ రహదారి 163 పై మల్లంపల్లి, జాకారం మధ్య ఉన్న ఎస్సార్ ఎస్పీ కెనాల్ పై పాత వంతెన దెబ్బతినడంతో, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీనిని దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే అధికారులు తాత్కాలిక వంతెన నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించారు. ఈ తాత్కాలిక వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు, మల్లంపల్లి నుండి ములుగు మీదుగా వెళ్లే తిరిగి వచ్చే వాహనాల రాకపోకలను దారి మళ్లిస్తున్నట్టు ములుగు డిఎస్పి రవీందర్ వివరించారు. ప్రయాణికులు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న పోలీసులకు సహకరించి, సూచించిన డైవర్షన్ మార్గాలను అనుసరించాలని కోరారు.

### డైవర్షన్ రూట్ మ్యాప్

వరంగల్ నుండి ములుగు వైపు ప్రయాణించే లారీలు, డీసీఎంలు, ఇతర భారీ వాహనాలు గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి మార్గంలో ప్రయాణించగలరు. తిరుగు ప్రయాణంలో జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు మార్గంలో వరంగల్కు వెళ్లగలరు. వరంగల్ నుండి ములుగు, ఏటూరునాగారం వైపు ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, కార్లు, టూ వీలర్లు మల్లంపల్లి వద్ద నుండి డైవర్షన్ తీసుకొని శ్రీనగర్, పందికుంట, ములుగు వైపు ప్రయాణించగలరు. తిరుగు ప్రయాణంలో జాకారం, అబ్బాపూర్, గోరుకొత్తపల్లి మార్గంలో వరంగల్కు వెళ్లగలరు. నర్సంపేట నుండి ములుగు వైపు ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, కార్లు, లైట్ మోటర్ వాహనాలు మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట మార్గంలో ప్రయాణించగలరు. తిరుగు ప్రయాణంలో పందికుంట, శ్రీనగర్, మల్లంపల్లి మార్గంలో నర్సంపేటకు వెళ్లగలరు. నర్సంపేట నుండి ములుగు వైపు ప్రయాణించే లారీలు, డీసీఎంలు, ఇతర భారీ వాహనాలు ఇసుకలో వరంగల్, గూడెప్పాడు, పరకాల, రేగొండ, జంగాలపల్లి మార్గంలో ప్రయాణించగలరు. తిరుగు ప్రయాణంలో జంగాలపల్లి, రేగొండ, పరకాల, గూడెప్పాడు, వరంగల్ మార్గంలో నర్సంపేటకు వెళ్లగలరు. ఆర్టీసీ ద్వారా ప్రయాణించే ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా, వారిని మల్లంపల్లి, శ్రీనగర్, పందికుంట గ్రామాల ద్వారా ట్రాఫిక్ మళ్లించడం జరిగింది. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ఉండేందుకు, ఈ మార్గం మీదుగా భారీ వాహనాలను అనుమతించడం లేదని ములుగు డిఎస్పి రవీందర్ స్పష్టం చేశారు.

## డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా దేవేందర్, నవీన్





భూపాలపల్లి టౌన్ ఆగస్టు 08 మేజర్ న్యూస్ సూర్య:డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా జరిగింది. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో శ్రామిక భవన్లో జరిగిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ హాజరయ్యారు కార్యకర్తల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అధ్యక్షుడిగా గుడికందుల దేవేందర్ జిల్లా కార్యదర్శిగా భూక్య నవీన్ లు ఎన్నిక కాగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో ఇప్పటికే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విస్తృత సాయి పోరాటాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులో నూతన కమిటీ కామ్రేడ్ భగత్ సింగ్ చేగువేరా ఆశయ స్ఫూర్తిని ముందుకు తీసుకుపోయే విధంగా విద్యా వైద్య ఉపాధి సమస్యల మీద నిరంతరాయంగా పోరాడాలని జిల్లాలో ఎడ్యుకేషనల్ హబ్బును ఏర్పాటు చేసి గంజాయి డ్రగ్స్ నిర్మూలించడానికి గంజాయి డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం అనే విధంగా డివైఎఫ్ఐ నూతన జిల్లా కమిటీ పోరాటాలను నిర్వహించాలని ఆయన సూచించారు నూతన అధ్యక్ష కార్యదర్శులకు రాష్ట్ర కమిటీ నుంచి అభినందనలు తెలియజేశారు.

# స్కూల్ బ్యాగ్స్, పెన్నులు నోట్ పుస్తకాలు పంపిణీ

### గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 400 మంది పేద విద్యార్థులకు సహాయం









వెంకటాపురం ఆగస్టు 8 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా వెంకటాపురం మండలలో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారు, వెంకటాపురం మండలలలోని. బర్లగూడెం, ఒంటిమామిడి, మైతపురం, నుగుర్, రాసపల్లి , తిప్పపురం, కలిపాక , కొత్తగుంపు, సూరవీడు కొత్త కాలనీ,సూరవీడు, అంకన్నగూడెం ,నాయకుల గూడెం గ్రామాలలోనీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 400 మంది నిరు పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పెన్నులు,నోట్ పుస్తకాలు , పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులగూడెం ప్రధానోపాధ్యాయులు పి సూర్య నారాయణ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు . మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావడం చాలా అభినందనీయమనీ, సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సిబ్బంది జి.యస్. యస్ ప్రతినిధులు ముర్రం రాజేష్, కంతి ముత్తయ్య, ఉపాధ్యాయురాలు కారం ఇందిరా పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# సింగరేణిలో సీమాంధ్ర అధికారుల పెత్తనం



### పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు తీరని అన్యాయం

### టిఎస్‌యుఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు08 మేజర్ న్యూస్ సూర్య: సింగరేణిలో సీమాంధ్ర అధికారుల పెత్తనం కొనసాగుతుందని పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందనిటి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య విమర్శించారు. శుక్రవారం౽ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతల రాజన్న భవన్ లో పాత్రికేయుల సమావేశంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూసింగరేణి మెడికల్ బోర్డులో కార్మికులకు నిరాశే మిగిలిందని కొత్తగూడెంలో నిర్వహించిన హయ్యర్ సెంటర్ మెడికల్ బోర్డు కు 55 మంది కార్మికులను పిలిచి కేవలం ఐదుగురిని మాత్రమే మెడికల్ బోర్డు మెడికల్ చేసిందని దాదాపు 9 నెలలుగా ఎలాంటి వేతనాలు లేకుండా మెడికల్ లో ఉంచి కార్మికులను తొమ్మిది నెలలు ఎదురుచూసిన కార్మికుల నోట్లో మట్టి కొట్టిన సీమాంధ్ర అధికారులుఈసారి మెడికల్ బోర్డు విషయంలో దళారి వ్యవస్థకు నిర్మించామని అధికారులు అంటున్నారని గట్టయ్య అన్నారు అంటే గతంలో ఈ రూల్స్ పాటించలేదా అని ప్రశ్నించారు గత ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని కార్మికులకు అన్యాయం తల పెట్టిందని సింగరేణి వ్యాప్తంగా 12 మంది ఎమ్మెల్యేలను కార్మిక వర్గం గెలిపిస్తే ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ పార్టీ కార్మికులకు అన్యాయం తలపెడుతున్నదని కాంగ్రెస్ ప్రభుత్వంలో టాప్ రెండు పదవుల్లో ఉన్న నాయకుల మధ్య కోల్ వార్ లో సమిదలైన మెడికల్ బోర్డు దరఖాస్తు దారులు ఇన్నాళ్లుగా అన్యాయంగా మెడికల్ ఇన్వాల్విడేషన్ చేసింది ఎవరనీ ఆయన అన్నారు సింగరేణి యాజమాన్యానికి ఇది తెలియదా ప్రభుత్వం ఆది నాయకత్వానికి తెలియదా జరుగుతున్న ఉల్లంఘన తెలిసే నూతనంగా ఐఏఎస్ అధికారిని ప్రభుత్వం తన తర్వాత ఉన్న వారికి చెక్ పెట్టి మెడికల్ బోర్డులో జరిగే లావాదేవీలను నియంత్రించడానికి ఇతనిని నియమించారని అయినా ఇలాంటి ప్రయోజనం లేదన్నారు ఈ మెడికల్ బోర్డు ఫలితాలు తారు మార్ కావడంతో ఎన్నో కుటుంబాలు వీధిన పడాల్సి వచ్చిందని అన్నారు.ఈకార్యక్రమంలో టి ఎస్ యు ఎస్ కార్మిక సంఘం నాయకులు దాసరి జనార్ధన్ నామల శ్రీనివాస్ కాసర్ల ప్రసాద్ రెడ్డి రాళ్ల బండి బాబు జయశంకర్ కే నరసింహారెడ్డి ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



## మాంటిసోరి పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

### సోదర భావానికి చిహ్నం రక్షాబంధన్: చైర్మన్ జోష్ నడుం తుండం

కాటారం, ఆగస్టు 08, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీ వేడుకలో ఆనందోత్సాహాలతో పాల్గొని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాంటిసోరి చైర్మన్ జోష్ నడుం తుండం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోదర భావానికి చిహ్నం రక్షాబంధన్ అని తెలిపారు. విద్యార్థులకు రక్షాబంధన్ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థులు సోదరీ సోదర భావంతో మెలగాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చల్లా నారాయణరెడ్డి, కామిడి వెంకటరెడ్డి, శంకర్ రెడ్డి, సునీష్, ధన్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కోటంచలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక శోభ



## సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు

## నైవేద్యం, తీర్థ ప్రసాదాల వితరణ

రేగొండ, ఆగస్ట్ 08, మేజర్ న్యూస్ (సూర్య): శ్రావణ మాస శుక్రవారాల ప్రత్యేకతకు అనుగుణంగా, కోటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు భక్తి శ్రద్ధలతో ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి. అలంకార భూషితంగా ఉన్న ఆలయ మంటపంలో స్వామి వారికి





ప్రత్యేక పూజలు నిర్వహించగా, మహిళల సమూహంతో ఆలయ ప్రాంగణం కళకళలాడింది. గాజుల మోగింపు, మంగళ వాయిద్యాల మధ్య వరలక్ష్మీ అమ్మ వారిని ఇంటికి ఆహ్వానిస్తున్నట్టు అనిపించే దృశ్యాలు ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని తెచ్చాయి. వ్రతాల్లో పాల్గొన్న స్త్రీలు తాము తెచ్చిన పూజాసామగ్రితో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యం, తీర్థ ప్రసాదాల వితరణ చేయబడింది. అమ్మవారి ఆశీస్సులతో తమ కుటుంబాలు శాంతి, ఐశ్వర్యాలతో పరిపూర్ణం కావాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి మహేష్, ఆలయ చైర్మన్ భిక్షపతి, ధర్మకర్తలు, గ్రామస్తులు, భక్తులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఎంజీఎం పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



గణపురం రూరల్ ఆగస్టు 08 మేజర్ న్యూస్ సూర్య: చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజున జరుపుకునే రాఖీ పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల్లో అన్నాచెల్లెళ్లు లేదా అక్కా తమ్ముళ్ల మధ్య సంబంధాన్ని నెలకొల్పే విధంగా విద్యార్థినులు ప్రతి విద్యార్థులకు రాఖీ బంధాన్ని ఏర్పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ రాఖీ అనగా రక్షించడమని సోదరులు ,సోదరీమణుల మధ్య ప్రేమానురాగాల అనుబంధాన్ని తెలియజేసేదని ,ఈ పండుగ పురాణాల్లో అనేక కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ నేటికీ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు, అనురాగానికి ప్రతీకగా జరుపుకుంటారని తెలియజేశారు. ఉపాధ్యాయినిలు, ప్రిన్సిపాల్ కు సహచర ఉపాధ్యాయులకు రాఖీ కట్టి వారి నుండి చిరుకానుకలు పొంది సోదర, సోదరీమణుల అనుబంధాన్ని బలపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుత్తి కోయ విద్యార్థులకు విద్యను చేరువ చేసేందుకు వైద్యాధికారి సహకారం

## మంత్రి సీతక్క స్ఫూర్తితో గుత్తికోయ గూడెంలో పాఠశాలను ఏర్పాటు చేసిన చక్రవర్తి హాస్పిటల్ ఎండి తరుణ్ రెడ్డి

ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 8 మేజర్ న్యూస్ : వృత్తిరీత్యా వైద్యుడిగా నిత్యం ఎంతో ఒత్తిడికి గురవుతున్నప్పటికీ మంత్రి సీతక్క స్ఫూర్తితో సేవాభావంలో చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ తరుణ్ రెడ్డి ముందు వరుసలో నిలుస్తున్నారు. గతంలో ఎన్నో సేవలు చేస్తు ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. ఇదే క్రమంలో ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని గుత్తి కోయ గూడెం లోని చిన్నారులకు విద్యా సహాయం చేసేందుకు డాక్టర్ తరుణ్ రెడ్డి ముందుకు వచ్చారు. మంత్రి సీతక్క స్ఫూర్తితో గతంలో ఎన్నో






సేవా కార్యక్రమాలు చేసిన డాక్టర్ తరుణ్ రెడ్డి ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మండలతోగు గుత్తి కోయగూడెంలో ఏకంగా పాఠశాలనే ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ శబరిష్, ములుగు డిఎస్పి రవీందర్ల, తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ల సహకారంతో డాక్టర్ తరుణ్ రెడ్డి గుత్తి కోయ గూడెంలో పాఠశాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం. మే 5న ఇదే గూడెంలో అక్కడి వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయగా అప్పుడు అక్కడ పరిస్థితి



చూసి చెల్లించి పోయిన తరుణ్ రెడ్డి పాఠశాల ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మంత్రి సీతక్క స్ఫూర్తి పోలీస్ అధికారుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడంతో పాటు ఈనెల 10వ తేదీన పాఠశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఏది ఏమైనా ఎవరు పట్టించుకోని గొత్తి కోయ గూడెం ప్రజలను అక్కున చేర్చుకుంటూ అవసరాలు తీరుస్తున్న చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం తరుణ్ రెడ్డిని జిల్లా ప్రజలు, అధికారులు అభినందిస్తున్నారు.

## దుద్దిల్ల శ్రీను బాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ చైర్మన్ తిరుమల



కాటారం, ఆగస్టు 08, మేజర్ సూర్య న్యూస్: టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య ముందస్తుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఏఎంసీ డైరెక్టర్లను శ్రీను బాబు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమానికి పాటుపడాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, వేమునరి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రొబెల్ మోడల్ పాఠశాలలో ముందస్తు
# రక్షాబంధన్ వేడుకలు




## ఘనంగా అబాకస్ డే నిర్వహణ

గణపురం రూరల్ ఆగస్టు 08 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలోని ప్రొబెల్ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయ రీతిలో నుదుటిన కుంకుమ తిలకం దిద్ది రక్షాబంధన్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థినిలు విద్యార్థులు ఉపాధ్యాయులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమంతా దేశానికి రక్ష అని నినాదాలతో పాఠశాల గ్రౌండ్ లో హోరెత్తించారు స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మన మంతా కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగ మనం ఐక్యంగా ఉండి మన జాతిని మన దేశాన్ని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులు సోదర భావం కలిగి ఉండాలని మన సంస్కృతిని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.

## ఘనంగా అబాకస్ డే వేడుకలు

రక్షాబంధన్ వేడుకల అనంతరం ఇంటర్నేషనల్ అబాకస్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని



విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి మేధాశక్తిని మెరుగుపరచుకోవడానికి వారిని గణితంలో జ్ఞానాన్ని పొందడానికి ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బా శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేద కుటుంబాల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు



రాయపర్తి,ఆగస్టు 8(మేజర్ న్యూస్ సూర్య): ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన కారుపోతుల పిచ్చమ్మ-సుధాకర్ లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ పూజల్లో మండల పార్టీ అధ్యక్షుడు పాల్గొని ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కలను నిజం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎండీ.నయీమ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిర్రమల్లయ్య, మండల సీనియర్ నాయకులు ఊళ్లేంగల యాదగిరి,మండల నాయకులు చెవ్వ కాశినాథం,గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు సంతోష్,మండల యూత్ నాయకులు నరసింహుల రామ్మూర్తి ,తదితరులు పాల్గొన్నారు.



## దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శ

మల్హార్, ఆగస్టు 08 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి తల్లి ఐత లక్ష్మి బాయి ఇటీవల మృతి చెందగ శుక్రవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతి చెందిన ఐత లక్ష్మి బాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో గుప్పుమంటున్న గుడుంబా


వాజేడు ఆగస్టు 8 మెజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వాజేడు మండలంలోని అన్ని గ్రామాలలో గుడుంబా గుమ్మ గుమ్మ లాడుతూ గుప్పు మంటుంది ఎటు చూసినా ఏ వీధి చూసినా గుడుంబా కొట్టే ఆ గుడుంబా సేవించిన ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతు కుటుంబాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. గుడుంబా స్థావరాలపై అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోపోవడం తో గుడుంబా వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాసిల్లుతుంది. ఈ స్థావరాలు పై అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా నడుస్తుంది. అధికారులు గుడుంబా వ్యాపారులు ఇచ్చే ముగ్గులకు ఆశపడి ఆ కుటుంబ వ్యాపారులపై చర్యలు తీసుకోవడం లేదని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గుడుంబా వ్యాపారులు తమను ఎవరు ఏం చేయలేరని బహిరంగంగానే అనడం విశేషం ఇప్పటికైనా అధికారులు స్పందించి గుడుంబా స్థావరాలు పై దాడులు చేసి గ్రామాలను గుడుంబా రహితంగా తీర్చిదిద్దాలని గ్రామంలోని ప్రజలు ముక్త కంఠంతో వేడుకుంటున్నారు

## ఘనంగా ముందస్తు రక్షా బంధన్ వేడుకలు



చిట్యాల, ఆగస్ట్ 8 మేజర్ న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల, పాఠశాలలో రక్షాబంధన్ ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు ఎబివిపి నగర కార్యదర్శి బుర్ర అబిజ్ఞ గౌడ్ తెలిపారు. శుక్ర వారం మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల పాఠశాలలో విద్యార్థులకు రాఖీలు కట్టిన అనంతరం మాట్లాడుతూ సోదరా భావంతో జరుపుకునే రక్షాబంధన్ అనేక బంధాలకు ప్రతి రూపమని, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర అవినాష్, బుర్ర వితేష్, ముష్కే అజయ్, సాధుల మనోజ్, సరిగొమ్ముల శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వరలక్ష్మి పూజలు



చిట్యాల, ఆగస్టు 8 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ గుడి ఆలయాల్లో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ, పెద్దమ్మ తల్లి దేవాలయాల్లో ఆలయ పూజారి కల్వచర్ల కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారలతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో చేశారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు ఒక వరం



డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్

**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):**
తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా శ్రీ సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ జనగామ వేదికగా ప్రత్యేక వైద్య సేవలు ఆర్థోపెడిక్, పాలిట్రామ సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నా యక్ ఒక ప్రకట నలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ లో డాక్టర్ వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్ చికిత్సలు పూర్తిగా ఉచితముగా చేయడం జరుగుతుంది. అదేవి ధంగా ఎవరైనా పేషంటుకు రేషన్ కార్డు ఆర్ట్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు లేనట్లయితే వారికి సీఎం సి ఓ అప్రూవల్ ద్వారా పూర్తిగా ఉచిత చికిత్సలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ విభాగ ంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్ర ఎన్ రమేష్ మాట్లాడుతూ జనగామ ప్రాంత ప్రజలు అలాగే యాదాద్రి జిల్లా నుండి, సిద్దిపేట జిల్లా నుండి కూడా ప్రజలు వచ్చి ఇక్కడ వైద్యం చేయించుకున్నారని, మా పై అధికారులు అయినటువంటి డిసి నవీన్, డిస్టిక్ మేనేజర్ విక్రమ్, టీం లీడర్ భాస్కర్ సార్ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం చేయాలని ఎప్పట ికిప్పుడు వెరిఫికేషన్ చేస్తున్నారని, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చినప్పటి నుండి 5 లక్షల నుండి పది లక్షల వరకు నిరుపేదలైన వైట్ రేషన్ కార్డు దారులకు తెలంగాణలో ఎక్కడైనా ఉపయోగము అందిస్తున్న ందుకు గవర్నమెంట్ కు అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా పేషెంట్ లకావత్ యాకు విలేజ్ బొమ్మెర, మండలం పాలకుర్తి, డిస్టిక్ జనగామ యాకుబ్ మాట్లాడుతూ నాకు చేయి విరిగితే జనగామలోని శ్రీ సాయి కృష్ణనర్సింగ్ హెూమ్ లో జాయిన్ అయినానని, ఆపరేషన్ ఫ్రీగా చేసినారని,హాస్పిటల్ లో ఉన్నన్ని రోజులు అన్నం పెట్టినారని, మందులు ఇచ్చినారని, ఇంటికి వెళ్లేట ప్పుడు పది రోజులకు సరిపడే మందులు, బస్ కిరాయి కూడా ఇచ్చి నారని, ఈ యొక్క స్కీమ్ లు నడిప ిస్తున్న రాజీవ్ ఆరోగ్యశ్రీ నడిపిస్తున్న గవర్నమెంట్ కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## సిఐటియు కార్మికులు సమరశీల

# పోరాటాలకు సిద్ధం కావాలి

### ఉత్సాహంగా సిఐటియు మండల మహాసభ

### సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల కేంద్రంలో ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో సిఐటియు మండల అధ్యక్షులు బస్వ రామచందర్ ఆధ్వర్యంలో అన్ని సంఘాలతో కలిపి సిఐటియు మండల మహాసభ శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. మహాసభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని రాపర్తి రాజు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం దగా కోరు విధానాల వలన తెలంగాణ రాష్ట్రంలో వేలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతా యని భావించి గ్రామపంచాయతీ కార్మికులు కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి కృషి చేశారని అన్నారు. అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికు లను పట్టించు కోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలో బిజెపి 12 ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచి పని ఒకటీ లేదని విమర్శించారు. అంచలంచెలుగా కార్మిక చట్టాలు, హక్కులు హరిస్తున్నారని అన్నారు. అనంతరం సిఐటియు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు మండల అధ్యక్షులుగా సంగీ కరుణాకర్ ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి వెంకటరెడ్డి కోశాధికారి బెజగం పరమేష్ ఉపాధ్యక్షులుగా వారాల సోమరాజు గనగాని ఉప్పలయ్య కొంగరి సుధాకర్ ఉత్తపు ఐలయ్య సహాయ కార్యదర్శులుగా బానోతు సైదులు ఉప్పుల ఐలయ్య కారుపోతుల శంకర్ సట్ల యాదగిరి సోషల్ మీడియా మండల బాధ్యులుగా జోగు సోమరాజు చింత నరసింహులు మహిళా విభాగం బాధ్యులుగా కందుకూరి రమణ కమిటీ సభ్యులుగా దావుల శ్రీనివాస్ చిలుకాని రాములు గుగులోతు రమేష్ బొనగిరి మురళి మేడ దయాకర్ దరావత్ రమేష్ బట్ట ఎల్లేష్ ఎర్రవెల్లి సోమయ్య నగేష్ కరుణ ఎలీషా ఆరూరి రాజు 29 మందితో మండల కమిటీ ఎన్నికైనట్లు సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్ ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు ఇంటి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వడ్డెకొత్తపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

**పెద్దవంగర ఆగస్టు 8(సూర్య న్యూస్)**



పెద్ద వంగరం మండలంలోని అద్ద కొత్తపెల్లి గ్రామంలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ టీం సందర్శించారు. పల్లె దవఖానను సందర్శించిన కేంద్ర బృందం ప్రజలకు ఇస్తున్నా సేవల గురించి ఆరా తీసి రిజిస్టర్ బుక్ లను పరిశీలించడం జరిగింది. ప్రజల ఆరోగ్యం గురించి రమణి (కేరళ), గంగాధరన్ (తమిళనాడు), ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నీలోహన, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్వలిత, జిల్లా క్వాలిటీ మేనేజర్ సురేష్ , సిహెచ్ఓ డాక్టర్ రాజకుమార్, ఏఎన్ఎం జోష్ణ, బూబా, హెచ్ ఎ హేమ మరియు ఆశాలు రజిత, పుష్ప, హేమలత మరియు పంచాయతీ సెక్రెటరీ పరమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల బీజేపీలోకి త్వరలో భారీగా చేరికలు..

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య ఆగస్టు 8.**
స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గరపడుతోన్న తరుణంలో కాషాయదళం వలసలపై ఫోకస్‌పెట్టి సీక్రెట్ ఆపరేషన్ చేస్తోందని సమాచారం.గుట్టుచప్పుడు కాకుండా మాజీ సర్పంచులు, ఎంపిటిసి లు ముఖ్యనేతలకు గాలమేసింది మండల బీజేపీ.అది కూడా ఇద్దరో ముగ్గరో కాదు... ఏకంగా 22మందిని.. అవును, 22మంది మాజీ ముఖ్య నాయకులు...ఇదిలా ఉంటే బీజేపీ పార్టీ బయ్యారం మండలంలో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్,కాంగ్రెస్ నేతలను తమ పార్టీలోకి లాగేందుకు సీక్రెట్ ఆపరేషన్‌ను చేపడుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పటికే బీజేపీలో చేరేందుకు 22 మంది ఇతర పార్టీ ల ముఖ్య నాయకులు సిద్ధంగా ఉన్నారని బీజేపి నాయకులు తుమ్మల శ్రీనివాస్,నాయిని శ్రీనివాస్ సూచనప్రాయంగా తెలిపినట్లు సమాచారం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బై రెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో ఆ నాయకులు కమలం పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు.అయితే ఆ 22మంది ఎవరో చెప్పేందుకు తుమ్మల శ్రీనివాస్ నిరాకరిస్తున్నారు.వాళ్లెవరో తెలియాలంటే మరి కొన్ని రోజులు ఆగాలని ఆ నాయకులు సస్పెన్స్‌ను పెంచేశారు. 22 మందిలో కొందరు త్వరలో చేరతారన్న తుమ్మల శ్రీనివాస్, మిగతా నాయకుల కోసం చర్చలు జరుగుతున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ నెల 27 తర్వాత నిత్యం చేరికలు ఉంటాయని వారు తెలిపారు.

# ప్రేమాసదన్ అనాధ వృద్ధ శరణాలయంలో ఝూన్సీ రాజేందర్ రెడ్డి వివాహ వార్షికోత్సవ వేడుకలు



**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):** టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝూన్సీ రాజేందర్ రెడ్డి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమాసదన్ అనాధ వృద్ధ శరణాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన దాత మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనగిరి యాకస్వామి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ గొల్లపల్లి మాజీ సర్పంచ్ ఆకవరం నర్సింహారెడ్డి మాజీ ఎంపిటిసిలు మహమ్మద్ జాకీర్ హుస్సేన్ బస్వ సోమయ్య సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వరికెల రతన్ జీ ఆయా గ్రామాల అధ్యక్షులు జోగు యాకన్న ధరావత్ యాకన్న తీగల వెంకన్న భూక్య యాదన్న మండల గ్రామ నాయకులు కడారి అంజయ్య వెంకన్న వెంకటయ్య బాలరాజు నర్సయ్య సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు రేషన్ డీలర్ రాములు చేసిన సేవలు మరువలేనివి

## రేషన్ డీలర్ రాములు కుటుంబానికి పరామర్శ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన రేషన్ డీలర్ వర్ధమాను రాములు ఇటీవల మరణించగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రేషన్ డీలర్ రాములు గ్రామ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు లొడంగి వెంకటేశ్వర్లు నాయకులు తీగల సత్తయ్య కారుపోతుల బిక్షపతి కుతాటి నర్సింహులు బొందుగుల యాకయ్య తోటకూరి కిష్టయ్య చింత యాదగిరి గోలి ఉప్పల్ రెడ్డి భాషిపాక అబ్బయ్య రెడ్డిరాజుల కొండయ్య కారుపోతుల యాదగిరి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట సంజీవిని రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం



**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన మాగి ఉపేంద్ర (29) భర్త చింత బాబు అను నాకు మే నెలలో ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి కంటెగోడ కూలి నా మీద పడడంతో కాలు విరిగింది. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా వైద్యం అందుతుందని తెలుసుకొని వెంటనే జనగామ జిల్లా కేంద్రంలోని సాయి కృష్ణ నర్సింగ్ హోమ్ కి వెళ్లి ఆరోగ్యశ్రీ సిబ్బందిని కలువగా భయపడవద్దు అని ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా చికిత్స జరుగుతుందని ధైర్యాన్ని ఇచ్చారు. వెంటనే పేరు నమోదు చేయించుకుని అడ్మిట్ చేసుకొని ఉచితంగా చికిత్స అందించారని తెలిపారు. పాలకుర్తి సామాజిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య మిత్ర ఉప్పుల పరుశరాములు అభిప్రాయ సేకరణకు వెళ్లగా చికిత్సకు సంబంధించిన ఖర్చులు మొత్తం ఆరోగ్యశ్రీ వారే భరించారని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నన్ని రోజులు ఉచితంగా భోజన సదుపాయం కల్పించి డిశ్చార్జి సమయంలో బస్ ఛార్జీలతో పాటు పది రోజుల మందులు కూడా ఉచితంగా ఇచ్చారని బాధితురాలు తెలిపారు. పేద నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం ఎంతో మేలు చేస్తుందని ఆరోగ్యశ్రీ పథకాన్ని కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఎల్లప్పుడు రుణపడి ఉంటామని బాధితురాలు తెలిపింది. ఈ సందర్భంగా ఆరోగ్యమిత్ర ఉప్పుల పరశురాములు మాట్లాడుతూ జనగామ జిల్లా కేంద్రంలో 6 ప్రైవేట్ హాస్పిటల్స్, 4 ప్రభుత్వ హాస్పిటల్స్ లలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు ఉచితంగా కొనసాగుతున్నాయని జిల్లా ఆస్పత్రిలో దయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయని ఆరోగ్యశ్రీ పథకం పేదలకు సంజీవిని లాంటిదని పేద నిరుపేద కుటుంబాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బీహార్ లో ఓట్ల తొలగింపును నిరసిస్తూ

# సిపిఎం రాస్తారోకో



**గార్ల అగష్టు 7 మేజర్ న్యూస్ ( సూర్య )** బిహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా స్థానిక నెహ్రూ సెంటర్ లో సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మండల కార్యదర్శి సత్యవతి మాట్లాడుతూ బిహార్ లో ఓట్ల తొలగింపు అంశం పై పార్లమెంట్ లో చర్చించాలని ప్రతిపక్ష పార్టీలు పట్టు బట్టగా చర్చించడం కుదరదని పార్లమెంటు వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజు ప్రకటించడం సరైనది కాదని విమర్శించారు. ఓట్ల తొలగింపు అంశంపై వివరణ ఇవ్వాలని సుప్రీం కోర్టు సైతం బిహార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందని చెప్పారు. రాజ్యానికి విరుద్ధంగా ఓట్ల ను తొలగించిన అంశం పై న్యాయ స్థానం జోక్యం చేసుకుని సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఈశ్వర్ లింగం అంబటి వీరస్వామి మల్లెల నాగమణి భాగం లోకేశ్వరావు రామకృష్ణ నాగరాజు వీరభద్రం బాల నాయక్ ఉమావతి అశోక్ ప్రవీణ్ కుమార్ మల్లయ్య సర్వర్ రమేష్ రాము ప్రసాద్ శ్యాం రాజేష్ వెంకటేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి గణేష్ యూత్ భరోసా..!



### -50 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేత

**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి పట్టణానికి చెందిన గాదెపాక రమేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు పరమార్శించి 50 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు అందజేసి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ గౌరవ అధ్యక్షులు గాదెపాక బాబు, కమిటీ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, అలాగే కమిటీ పెద్దలు నంద్యాల ఉమాకర్, గాదెపాక మల్లేష్, కిరణ్, శ్రీధర్,ఇరుగు సోమన్న, నరసింహ, ఎల్లేష్, అశోక్,గణేష్ ,విశ్వాస్, ప్రశాంత్, గణేష్ ,రాజు, మహేందర్ (మచ్చ) ,ప్రశాంత్ (పల్లి ),రవి, అభిలాష్, ప్రసాద్, అజయ్, రాము తదితరులు పాల్గొన్నారు.

# దేవరుప్పులలో వైభవంగా వరలక్ష్మి వ్రతం..

# ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):** శ్రావణమాసం పర్వదిరాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని శుక్రవారం వైభవంగా జరిపించారు. దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమాన్ని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం అర్చకులు డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని సామూహిక వరలక్ష్మి పూజతోపాటు కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. జై వాసవి మాత అంటూ సకుటుంబ సమేతంగా దర్శించుకుని అభయము ఐశ్వర్యము ఆనందము ప్రసాదించాలని కోరుకున్నారు. పూజ అనంతరం మహిళలు ఒకరికొకరు వైనాలను ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బుక్క రామయ్య అనంతలక్ష్మి గజ్జి సోమయ్య వనమాల శ్రీనివాస్ వనమాల లత వనమాల సురేష్ వనమాల విజయ సౌందర్య యామ మణిపూజ యామ సంతోష్ గజ్జి రామయ్య బుక్క భవాని ఇరుకుల శ్రీనివాసు ఇరుకుల సంధ్య నీల స్రవంతి శ్రీరంగం సందీప్ సుప్రియ నర్సయ్య కౌసల్య భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యంతో డ్రైనేజీ పనులు ఆలస్యం..

## ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి కావడం లేదు

## తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రజలు

## త్వరగా పనులు పూర్తి చేయాలి: బీఆర్ఎస్ పార్టీ డిమాండ్



**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి. ఆగస్టు 08):-** జనగామ నుండి హైదరాబాద్ వెళ్లే ప్రధాన రహదారిలో గార్లకుంట వరకు చేపట్టిన అండర్ డ్రైనేజీ పనులు అధికారుల నిర్లక్ష్యం వల్ల నత్త నడకగా కొనసాగుతున్నాయి. సుమారు రూ. 9 కోట్ల అంచనా వ్యయం తో ప్రారంభమైన ఈ పనులు ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు పూర్తి కావడం లేదు. దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా 60 ఫీట్ల రోడ్డుపై రెండు ప్రైవేట్ పాఠశాలలు ఉండటంతో, ఆ స్కూల్‌లకు వెళ్లే చిన్నారులు మట్టి గుట్టలు, తవ్వకాల వలన ప్రతిరోజూ తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జన గామ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసనలో జనగామ బిఆర్ఎస్ పార్టీ జనగామ టౌన్ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు ముస్త్యాల దయాకర్, మేకల రాంప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడాల రాజు, సీనియర్ నాయకులు మంగ రామకృష్ణ. మాజీ కౌన్సిలర్లు జూకంటి శ్రీశైలం, ధర్మపురి శ్రీను ఉడుకుల కిష్టయ్య. గుర్రంనాగరాజు, నీలం యాదగిరి, నాయకులు కిరణ్. మహమ్మద్ యాకూబ్ పాషా. తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు.

**జనగామ జిల్లా, సూర్య ప్రతినిధి ఆగస్టు 08):-** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో, శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి కొత్త చీరతో నూతన వస్త్రాలంకరణ చేసి, పసుపు,కుంకుమ,పూలు,పండ్లు గాజులు, ఒడి బియ్యం అమ్మవారికి సమర్పించినారు. అనంతరం అమ్మవారి నైవేద్యం భక్తులకు ప్రసాదంగా ఇవ్వడం జరిగింది. అయ్యగారు గంగు సాంబమూర్తి. హైమ, రేణుక, స్వాతి, ఈశాన్విత, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులలోపెంపొందినసోదర సోదరీమణుల ఆత్మీయబంధం

**నెల్లికుదురుఆగస్టు8మేజర్ న్యూస్(సూర్య)**



చిన్నారులలో అన్నాచెల్లె అక్కతమ్ముడు మధ్య అనుబంధం చెరగని ఆత్మీయ బంధంగా ఉండాలని ప్రగతిపబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గొట్టిముక్కుల వనిత ఆది రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రగతి పబ్లిక్ స్కూల్లో రక్షాబంధన్ వేడుకలలో భాగంగా విద్యార్థులతో రక్షాబంధన్ కట్టించి, తోబు ట్టువులవద్ద ఆశీర్వచనాలు తీసుకున్నారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చిన్నతనంనుండిచిరకాలంవరకుతోబుట్టువుల బంధంఆత్మీయంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పొందిన జైన రమేష్

**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి. ఆగస్టు08):-**



జైన రమేష్ పలు స్వచ్ఛంద సేవ సంస్థలలో సభ్యత్వాన్ని కలిగివుంటూ, వాటి ద్వారా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను గుర్తించిన గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యు ఎస్ ఎ అనుబంధ సంస్థ గాడ్ సన్ హెూలీ థియలాజికల్ యూనివర్సిటీ వారు ‘ ఎడ్యుకేషన్ మరియు సోషల్ సర్వీస్’ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేశారు.. ఈ అవార్డును ఈ రోజున హైదరాబాద్ నందు ప్రఖ్యాత వేడుకల మందిరంలో సినిమా మరియు టీవీ ప్రముఖులు అయిన సంధ్యా జనక్, జబర్దస్త్ నటుడు అప్పారావు, రాజేందర్, మేకల శివ కుమార్ మరియు డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ చైర్మన్ డాక్టర్ డానియల్ కార్తికేయన్, అధ్యక్షులు డాక్టర్ అడ్రైన్ నజేరా చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ “ఈ గౌరవ డాక్టరేట్ పొందినందుకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉంది. ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్నీ చేయడానికి ప్రోత్సాహంగా ఉంటుంది.ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ అవార్డు రావడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికీ, నన్ను ప్రోత్సహించిన పెద్దలఅందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. మీ తోడ్పాటును ఎప్పటికీ ఇలానే ఉంచుతూ, నన్ను ఆశీర్వదించాలని” వారు తెలియజేశారు.

## వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండవ శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు అత్యంత వైభవపీతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చండికాదేవి అమ్మవారికి పంచామృత అభిషేకములు శ్రీ సూక్త పూజా విధానం విశేష నీరాజనములు మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు.సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు కుంకుమార్చన, పుష్పార్చనలు నిర్వహించి, ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి రమేష్ శర్మ, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు,ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

**ఇంచార్జీప్రిన్సిపాల్ భూక్యానాగేశ్వరరావు**



**నెల్లికుదురుఆగస్టు8మేజర్ న్యూస్(సూర్య)**

ప్రతివిద్యార్థి చదువుతోపాటు సేవాగుణాన్ని అలవర్చుకోవాలని ఇంచార్జీ ప్రిన్సిపాల్ భూక్యా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయసేవాపథకం ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్లఅనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉన్నదని,యువత చెడుఅలవాట్ల జోలికి పోకుండా,సన్మార్గంలోనడిచి దేశ పునర్నిర్మాణంలోతమవంతుపాత్రపోషించాలని అన్నారు. సమగ్రమూర్తిమత్వ వికాసం, నాయకత్వలక్షణాలు,సానుకూలదృక్పథం, సమయపాలన, లక్ష్య సాధన వంటివి ఎన్.ఎస్.ఎస్ ద్వారానేసాధ్యపడుతుందని అన్నారు. కావున ప్రతి విద్యార్థి ఎన్.ఎస్.ఎస్ లో చేరాలని విద్యార్థులకు సూచించారు. సమాజంపై అవగాహన ఏర్పరచుకోవడం, సమస్యలకు పరిష్కార మార్గాలు వెతకడం, వాటి నివారణకు కృషి చేయడం పౌరుని బాధ్యతలు పెంపొందించడంలోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలని, ఎన్ఎస్ఎస్ యొక్కలక్ష్యం, ఆవశ్యకత విద్యార్థుల యొక్క పాత్రపై వివరించారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీచేయడం జరిగిందనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, బాబు,సతీష్ యాకన్న అధ్యాపకేతర బృందంసైదా,లక్ష్మణ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుఅజయ్,సలీం, అక్షయ్, కార్తీక్,మౌనిక,అక్షిత,ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ ఓట్ల తొలగింపు అప్రజా స్వామికం

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)**




బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లను తొలగించి ఇందులో ప్రతిపక్షాలు మైనార్టీ ఓట్లను తొలగించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న తీవ్రంగా ఖండించారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాజీవ్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ బీహార్లో ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో ఆర్ఎస్ఎస్ మతతత్వ సిద్ధాంతాలను అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్షాళన పేరుతో మరోసారి కుట్రకు పాల్పడుతుందని బీహార్లో జరుగుతున్న ఈ కుట్ర రేపు దేశం మొత్తం వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా బీహార్లో ఎస్సీ నియోజకవర్గాలు అధికంగా ఉన్న ఓట్లు తొలగించారని, మళ్లీ ఇండియా కూటమి గెలవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంతో ప్రస్తుతం బడుగులకు కలుగుతున్న కొద్దిపాటి ప్రయోజనం కూడా అందకుండా చేయాలని చూస్తుందన్నారు . బిజెపి సిద్ధాంతాలతో బడుగులకు ఉద్యోగ, ఆర్థిక ప్రయోజనాలు దూరమయ్యే ప్రమాదం ఏర్పడనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బెల్లి సంపత్, నాయకులు పనికిరా భాస్కర్, గడ్డి సమ్మయ్య, నక్క రమేష్, జ్యోతి కొమురయ్య, సిఐటియు నాయకులు కత్తుల అశోక్, పెండ్లి భాస్కర్, వేల్పుల కుమార్, కొమురయ్య, ఏ రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాఖీ పర్వదిన వేడుకలు

## రాజయోగిని బికే నిర్మల ప్రముఖుల శుభాకాంక్షలు




**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగస్టు08):-**

పవిత్రమైన ఆత్మీయతకు అనుబంధానికి చిహ్నమే రాఖీ అని రాజయోగిని బి కే నిర్మల అన్నారు. సోదరి సోదరులకు రాఖీ కట్టి తాను క్షేమంగా ఉంటూ అందరినీ కూడా క్షేమంగా ఉండేలా చూడాలని కోరుకుంటుందని అన్నారు. కానీ ప్రస్తుత కలియుగంలో ఎవరు ఎవరిని రక్షించే పరిస్థితులు లేవని ఎవరికి వారు దుర్ వ్యసనాలను, దురలవాట్ల నుండి రక్షించుకుంటూ పవిత్రమైన యోగి జీవితం గడపాలని అటువంటి




వారినే పరమాత్ముడు రక్షిస్తాడని ఆమె అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో గల బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా రాఖీ వారోత్సవాలను నిర్వహించామని శుక్రవారం మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా జాయింట్ కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డిఓ గోపి, డీఎస్పీ రాజమహేంద్ర నాయక్, ఎమ్మార్వో హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ వెంక టేశ్వర్లు, జిల్లా అధికారులు, బ్యాంకు అధికా రులను కలిసి రాఖీ పర్వదిన విశిష్టతను తెలుపుతూ, రాఖీలు కట్టడంతోపాటు స్వీటు మరియు సందేశాత్మక గిఫ్టులు ఇవ్వడం జరిగిందని, ఇలా ఘనంగా రక్షాబంధన్ కార్య క్రమాలను నిర్వహించుకున్నట్లు ఆమె తెలిపారు. సోదరి రాఖీ కడితే సోదరులు డబ్బులు ఇస్తారని అలాగే తమకు కూడా రాఖీ కడితే డబ్బులు అడిగారని కానీ తమ సంస్థ ఎవరిని చందాలు గానీ డబ్బులు గానీ అడగదని స్వీకరించద ని ఆమె తెలుపుతూ చెడు అల వాట్లను, వ్యసనాలను ఈరోజు నుంచి వదులుకుంటామని ప్రతిజ్ఞ చేసిన వారికి తాము రాఖీలు కడతామని ఆమె వివరించారు. వ్యక్తి తాను సత్ప్రవర్తన చెందినప్పుడే అతనికి సంపూర్ణ రక్షణ లభిస్తుందని, చెడు మార్గంలో పయనించిన వారిని తోటి వారు కానీ భగవంతుడు కానీ రక్షించడని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. ఆధ్యాత్మిక చింతనతో, దివ్యగుణాలతో, శ్రేష్ట సంస్కారాలను జీవితంలో ఆచరించడానికి సరైన రాజయోగ జ్ఞానాన్ని అభ్యసించాలని, అలాగే మెడిటేషన్ చేయాలని ఆమె వివరించారు. పండుగ రోజు తీపి పదార్థాలు స్వీకరించడం అంటే ప్రతి వ్యక్తి మధురంగా మాట్లాడాలని గుర్తు చేస్తుందని అన్నారు. ఈరోజు మాటలు అదుపులో లేకపోవడం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇంద్రియాలను అదుపులో ఉంచుకోవాలని అప్పుడు మనశ్శాంతి లభిస్తుందని దీని కొరకు మెడిటేషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని దానిని తాము ఉచితంగా నేర్పిస్తామని బికె నిర్మల పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మెడిటేషన్ ప్రతి ఒక్కరికి అవసరమని, రక్షాబంధన్ సందర్భంగా అందరికీ రాఖీలు కడుతూ ఆత్మీయతను పంచుతున్న బ్రహ్మకుమారులను ఆయన అభినందించారు. ఆర్డిఓ గోపి మాట్లాడుతూ తాను బ్రహ్మకుమారీల సేవలు చాలాకాలం నుండి గమనిస్తున్నానని, వీరు నేర్పించే మెడిటేషన్ ప్రస్తుత సమాజంలో అందరికీ అవసరం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజయోగ సీనియర్ స్టూడెంట్ బి కే కిరణ్ భాయ్ చీలా శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు తాను సన్మార్గంలో నడవాలనే సంకల్పం చేసి తదనుగుణంగా జ్ఞాన యోగాలను అభ్యాసం చేయాలని ఇదే నిజమైన రాఖీ పండుగ రహస్యమని అన్నారు. రాజయోగ మెడిటేషన్ కేవలం ఏడు గంటల్లో నేర్చుకోవచ్చు అని, ఉచితంగా నేర్చుకోవాలనుకున్నవారు 98498 65474 ఫోన్ నెంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజయోగిని బి కే మోహిని అక్కయ్య తో తోపాటు బి కే విద్యార్థులు దివాకర్ శ్యామ్, రామిని సత్యనారాయణ ప్రిన్సిపల్ అనిల్ కుమార్, డాక్టర్ చారి, సంగీత, సహజ , బల్ల కమలమ్మ, రామస్వామి తదితరులు అనేకమంది పాల్గొన్నారు.



# ఎస్ ఐ ఆర్ ను నిలిపివేయాలి

## బీహార్ లో 64 లక్షల మంది ఓటర్లు తొలగించడం వెనక బిజెపి ఆర్ఎస్ఎస్

## ఈసి ముసుగులో తమ ఎజెండాను అమలు చేస్తున్న ఫాసిస్టు ప్రభుత్వం

## సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా




**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)**
ఎన్నికల కమిషన్ అమలు చేస్తున్న ఎస్ఐఆర్ ను వెంటనే నిలిపివేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గాయాల బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఫాసిస్టు ప్రభుత్వం బిజెపి ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండాను అమలు చేస్తుందని, అందుకు రాజ్యాంగ వ్యవస్థల్ని ఉపయోగిస్తుందని ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఎన్నికల కమిషన్ ను ప్రభావితం చేస్తూ బీహార్ రాష్ట్రంలో ఎస్ ఐ ఆర్ ను అమలు చేస్తున్నారని తెలిపారు. దీని అమలు ఫలితంగా బీహార్ రాష్ట్రంలో 64 లక్షల మంది బిహారీలు ఓటు హక్కును కోల్పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ ఐ ఆర్ అమలకు ప్రభుత్వం తీసుకున్న విధానాలు సరైనవి కావని ఓటర్ల పౌరసత్వాన్ని నిరూపించే అధికారం ఎన్నికల కమిషన్ కు లేదని, అది హెూం శాఖ పరిధిలోని ఆయన తెలిపారు. ఆ రాష్ట్రంలో ప్రతిపక్షాలకు చెందిన ఓటర్లను, పెద్ద ఎత్తున మైనార్టీ ఓటర్లను, నిరక్షరాస్యత కలిగిన ఓటర్లను తొలగించారని తెలిపారు. బీహార్లో ఎన్నికల సమయంలోనే ఎస్ ఐ ఆర్ ను అమలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. దీర్ఘకాలికంగా చేయాల్సిన దానిని తక్కువ సమయంలోనే పూర్తి చేసి బిజెపి ఆర్ఎస్ఎస్ లక్ష్యాన్ని అమలు చేయడం సరికాదన్నారు. ఇది ఎన్నికల విశ్వసనీయతను దెబ్బతీస్తుందని తెలిపారు. పూర్తిగా ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో నడుస్తున్నదని ఈ పరిణామాలు తెలియజేస్తున్నాయని తెలిపారు. పలు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో జరిగిన అక్రమాలపై ఇప్పటికి సరైన సమాధానం చెప్పలేకపోతుందని, ఈ పరిస్థితి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఎస్ఐఆర్ ను దేశవ్యాప్తంగా అమలు చేసే ప్రమాదం ఏర్పడుతుందని, దీనివలన భారతదేశ ప్రజలు ఓటు ఆయుధాన్ని కోల్పోతారని రమేష్ రాజా వివరించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, భారత రాజ్యాంగాన్ని భారత పాలకులు అపహస్యపాలు చేస్తున్నారని, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజానీకం వీధుల్లోకి వచ్చి పోరాటాలను నిర్వహించాలని, ప్రభుత్వ నిరంకుశ విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా లిబరేషన్ విస్తరిస్తుందని, జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య తెలిపారు. చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంలో లిబరేషన్ ను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రత్యామ్నాయ రాజకీయాలను ప్రజలకు అందించాలని ఆయన అన్నారు. స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల వద్దకు వెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో లిబరేషన్ ప్రతినిధులు పోటీ చేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, జీడి సోమయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, తూర్పాటి సారయ్య, గ్యార రాజు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల చేయూత అభినందనీయం


**దేవరుప్పుల ఆగస్టు 08 మేజర్ న్యూస్ (సూర్య):**
తాము చదువుకున్న పాఠశాలకు పూర్వ విద్యార్థులు తమవంతు చేయూతనివ్వడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య అన్నారు. దేవరుప్పుల మండలంలోని ఎంపీపీఎస్ సింగరాజుపల్లి పాఠశాలలో 2009-10 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం 55 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇదే పాఠశాలలో చదువుకున్న మేము ప్రస్తుత విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించడం గర్వంగా ఉందన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు చేయూతనందించడం అభినందనీయమని విద్యార్థులు దాతల సహకారంతో అని రంగాల్లో ముందుండే విధంగా విద్యను అభ్యసించాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆకుల పృథ్వి వారాల అనిల్ జోగు మహేందర్ నోముల సతీష్ కునుసోత్ భాస్కర్ ఉపాధ్యాయుల బృందం శ్రావణి సునీత ఆయా సోమలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు. స్కూల్ బ్యాగ్స్ అందించిన వారిలో మిగతా పూర్వ విద్యార్థుల సహకారం కూడా ఉందని తెలిపారు.



# పెళ్లి రోజు సందర్భంగా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షురాలు



**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)**
పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి-డాక్టర్ రాజేందర్ రెడ్డి దంపతులు తమ 43వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారి ఆశీర్వాదం పొందారు.అలాగే తాను రాజకీయ రంగప్రవేశం చేసిన రోజున ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ పాలకుర్తి ఆలయ ప్రాంగణంలో గెస్ట్ హౌస్ (సత్రం) నిర్మాణానికి హనుమాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి దంపతులు భూమి పూజ నిర్వహించారు.ఈ గెస్ట్ హౌస్ నిర్మాణం పూర్తిగా తమ స్వంత నిధులతో చేపడతామని వారు వెల్లడించారు.భవిష్యత్తులో పాలకుర్తి ఆలయాన్ని దర్శించుకునే భక్తులకు విశ్రాంతి, వసతి కల్పించేందుకు సౌకర్యవంతమైన గెస్ట్ హౌస్ అవసరమని భావించి,ఈ నిర్మాణానికి ముందడుగు వేశామని వారు తెలిపారు.భూమి పూజ అనంతరం ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తమకు ఇచ్చిన గౌరవం,ప్రేమ,విశ్వాసం ఎప్పటికీ మరువలేనిదని,ఈ నేలకు మేము ఎంతో ఋణపడి ఉన్నామని,పాలకుర్తి ప్రజలకు ఎంత చేసినా అది తక్కువేనని,పాలకుర్తి అభివృద్ధి కోసం మేము ఎల్లప్పుడూ కృషి చేస్తామని,నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండేలా,మౌలిక సదుపాయాలు కలిగిన వసతి గృహం నిర్మాణం ద్వారా భక్తులు,యాత్రికులు ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల-భాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్,పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టే శ్యామ్ సుందర్ రెడ్డి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,మాజీ జిల్లా కో ఆప్షన్ ఎండీ మదర్, మాదాసు హరీష్, ఐలేష్ యాదవ్, పెనుగొండ రమేష్, సంగి వెంకన్న, సుధాకర్ రెడ్డి, నర్సింహా రావు, గుండ్ల వెంకన్న నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### కార్మిక కర్షకులు కార్పోరేట్ల దోపిడికి

# వ్యతిరేకంగా ఐక్యం కావాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య



**పాలకుర్తి ఆగస్ట్ 08 మేజర్ న్యూస్ (సూర్య)**
బడ పెట్టుబడి కార్పోరేట్లు భారతదేశాన్ని వదిలి వెళ్లాలని. మతవిద్దేశాలకు వ్యతిరేకంగా లౌకిక (సెక్యులర్) శక్తులు, కార్మిక కర్షకులు కార్పోరేట్ల దోపిడీకి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు రంగా ప్రైవేటీకరణకు స్మార్ట్ మీటర్లకు గ్రామీణ ప్రజల కు పెండింగ్ బిల్లులు మాఫీ చేయాలన్నారు, 3 యూనిట్లో వరకు ఉచితంగా ఇవ్వాలని, 18 ఉచిత కరెంటు వ్యవసాయానికి ఇవ్వాలని, ప్రైవేట్ కంపెనీల వల్ల ఖరీదైన విద్యుత్ కొనుగోలు చేస్తూ రైతులపై భారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోపుతున్నానన్నారు. పంజాబు ప్రభుత్వ భూస్వామీకరణ విధానాన్ని రద్దు చేయాలని, అగ్రికేటేడ్ ల్యాండ్ పులింగ్ పేరుతో రైతుల భూములు కార్పొరేట్లకు బదిలీ అవుతున్నాయని. రైతుల భూముల యాజమాన్య హక్కులు తొలగిస్తుందన్నారు. ప్రతి రైతుకు కనీస పెన్షన్ 10.000/ రూపాయలు చెల్లించాలన్నారు. వృద్ధులు వితంతువులకు వికలాంగులకు న్యాయమైన మద్దతుగా నెలకు కనీసం 10,000 రూపాయల పెన్షన్ హక్కుగా చట్టబద్ధం చేయాలన్నారు. దేశవ్యాప్తంగా రైతులు పండించే అన్ని పంటలకు మేరా ఎం ఎస్ పి హామీతో ప్రభుత్వం కొనుగోలు చేయాలని సంపూర్ణ రుణమాఫీ. మైక్రో ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఆపాలన్నారు. ఈనెల ఆగస్టు 13న నిరసన కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లి సంపత్, పి భాస్కర్, జీ సమ్మయ్య, ఏం రమేష్, చెరుపెల్లి కొమురయ్య, పెండ్లి భాస్కర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం





**పర్వతగిరి (ఆగస్టు 8 )సూర్య న్యూస్**
పర్వతగిరి మండలం అన్నారం గ్రామం లో పర్వతగిరి పోలిస్ లు డ్రంక్ డ్రైవ్ మరియు అవగాహన కార్యక్రమం లో స్థానిక సి ఐ. రాజగోపాల్ తో పాటు ఎస్ ఐ. ప్రవీణ్ పాల్గొన్నారు. మందు త్రాగి వాహనాలు నడపడం వలన తొలిన వ్యక్తి కి ఎదుటి వ్యక్తులకు ప్రాణాపాయం జరిగే ప్రమాద ముంటుందని పర్వతగిరి సి ఐ. రాజగోపాల్ తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరు ప్రయాణం చేయరాదని, మైనర్ లకు తండ్రులు వాహనాలు ఇవ్వవద్దని కోరారు. యువత మత్తు పదార్ధాలకు, గంజాయి కి అలవాటు పది జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లి తండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి మార్గం లో పోయి జీవితం లో పై కి రావాలన్నారు. ఈ సందర్బంగా డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరు త్రాగి నడిపినందున వారి ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమం లో కానిస్టేబుల్, హెూమ్ గార్డ్ లు పాల్గొన్నారు



### శ్రావణమాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి

# దేవాలయములలో ప్రత్యేక పూజలు

- నేత్రపర్వంగా వరలక్ష్మి మాత వ్రతాలు
- పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- అమ్మవారి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి దంపతులు
- ఆలయ ప్రాంగణంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 08 మేజర్ న్యూస్:**
శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా భూపాలపల్లి మంజూరు నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక శ్రీ వరలక్ష్మి మాత వ్రత కార్యక్రమం నేత్రపర్వంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక శ్రీ వరలక్ష్మి మాత వ్రతాన్నిలిఆలయ అర్చకులు శ్రీ హిమాన్స్ త్రివేది శాస్త్రోక్తంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి-జ్యోతి దంపతులు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి పూజా కార్యక్రమాల అనంతరం మహిళలు ఒకరికొకరు వాయినాలు సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి కి మహిళలు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.





## బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట ఆగస్టు 8 మేజర్ (న్యూస్) సూర్య**
చెన్నారావుపేట మండలంలోని ఈర్య తండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్త భూక్య రాజు తండ్రి భూక్య బావుసింగ్ చిత్ర పటానికి నివాళ్లులు అర్పించి,ఆర్థిక సాయం అందచేసిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,,కుటుంబ సభ్యులను పరామర్శించారు బీఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబాలన్ని మండల నాయకులతో కలిసి పరామర్శించారు చెన్నారావుపేట మండల కేంద్రంలో చెందిన పిట్టల అనిల్ తండ్రి పిట్టల ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారుద ఈర్య తండా గ్రామానికి చెందిన అంగోతు జంపయ్య తండ్రి అంగోతు బిక్య అనారోగ్యంతో మరణించిన విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనంతరం,కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో: బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య . మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్.మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి.కొండవీటి ప్రదీప్ కుమార్.అమ్మ రాజేష్,కార్యదర్శి సాదు నర్సింగరావు.గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య,నర్మట్ట సాంబయ్య. మూడు రమేష్ గుగులోతు రాజేందర్,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ.మురళి నాయక్, మంద చిన్ను.తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

